ప్రజాశక్తి

శనివారం 29 మార్చి 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ప్రజలు; కలెక్టర్ లక్ష్మీశకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు బాబూరావు, డి.కాశీనాథ్, కె.శ్రీదేవి తదితరులు (అంతర్‌చిత్రంలో)

15 డెడ్‌లైన్

- ఇళ్లు, స్థలాలు ఇవ్వకపోతే వాటిని ప్రజలపరం చేస్తాం
- 30న సిఎం స్పష్టమైన ప్రకటన చేయాలి
- సిసిఎం మహాధర్నాలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

పూర్తి వివరాలు 8వ పేజీలో

ఇళ్లు, ఇళ్ల స్థలాల పంపిణీపై ప్రభుత్వానికి సిపిఎం డెడ్‌లైన్ విధించింది. ఏప్రిల్ 15వ తేదీలోపు వీటిని పంపిణీ చేయకపోతే ప్రజలే వాటిని స్వాధీనం చేసుకుంటారని హెచ్చరించింది. ఉగాది రోజున సిఎం చంద్రబాబు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేసింది. ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన నగరంలోని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం మహాధర్నా జరిగింది.

విద్యుత్ భారాలపై

సబ్‌స్టేషన్ల వద్ద సిపిఎం నిరసనలు

మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

'మా ఇంటికి స్మార్ట్ మీటరు వద్దు... ప్రజలకు భారంగా మారిన విద్యుత్ ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలి. అదానీతో అవినీతి విద్యుత్ ఒప్పందాన్ని ప్రభుత్వం రద్దు చేసుకోవాలి.' అని సిపిఎం శ్రేణులు నినదించాయి. విద్యుత్ అమరవీరుల దినోత్సవం, ప్రజా చైతన్య యాత్రల్లో భాగంగా విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో శుక్రవారం నిరసన తెలిపారు. జిల్లావ్యాప్తంగా 10 కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు జరిగాయి. జిల్లా కేంద్రం మచిలీపట్నంలోని రాజుపేట చింతచెట్టు సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పాల్గొన్నారు. పెనమలూరు మండలం యనమలకుదురు, తోట్లవల్లూరు మండలం గరికపర్రు అంబేద్కర్ విగ్రహం సెంటర్, బంటుమిల్లి అంబేద్కర్ సెంటర్, ఉయ్యూరు ప్రధాన సెంటర్‌లతోపాటు గుడివాడ నాగవరప్పాడు, మోపిదేవి, చల్లపల్లి, మొవ్వ మండలం కోసూరు, గన్నవరం మండలం గన్నవరం, ముస్తాబాద విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద నిరసన కార్యక్రమాలు జరిగాయి. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో వై.నరసింహారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో రూ.15 వేల కోట్లు ప్రజలపై విద్యుత్ భారాలు మోపిందన్నారు. ఎక్కడా లేనివిధంగా గతంలో వినియోగించిన విద్యుత్‌కు గత ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం సైతం వినియోగదారులపై సర్దుబాటు, ట్రూ అప్ ఛార్జీలను విధించాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆదానీతో కుదుర్చుకున్న విద్యుత్ అవినీతి ఒప్పందాన్ని, స్మార్ట్ మీటర్ల ఒప్పందాలను కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని అన్నారు.

(పూర్తి వివరాలు 5వ పేజీలో)

కొలికపూడి వ్యవహారంపై త్రీమెన్ కమిటీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావుపై సమగ్ర దర్యాప్తు జరిపేందుకు టిడిపి అధిష్టానం శుక్రవా రం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని నియమించింది. ఈ కమిటీలో టిడిపి జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), నియోజవర్గ పరిశీలకులు చింతాబత్తిన చిట్టిబాబు ఉన్నారు. టిడిపి ఏ.కొండూరు మండల సీనియర్ నాయకులు, మాజీ ఎఎంసి చైర్మన్ అలవాల రమేష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే 48 గంటల్లో తాను రాజీనామా చేస్తానని అధిష్టానానికి అల్టిమేటం ఇచ్చిన కొలికపూడి గత 10 నెలలుగా చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలతో నియోజకవర్గంలో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతోందని భావించిన అధిష్టానం సమగ్ర నివేదిక ఇవ్వాలని కమిటీని ఆదేశించినట్లు తెలిసింది.

రాయితీ రుణాలకు దరఖాస్తుల వెల్లువ

- రుణ లక్ష్యం 7,124 యూనిట్లు
- దరఖాస్తుదారులు 30,575 మంది

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రభుత్వం ప్రకటించిన రాయితీ రుణాలకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. లక్ష్యానికి నాలుగు రెట్లకుపైగా రుణాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తుల వడపోత కూడా మొదలైంది. రుణాలకు తీవ్ర పోటీ నెలకొంది. కొందరు దరఖాస్తుదారులు తమకున్న పలుకుబడిని ఉపయోగించి రుణాలు పొందడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల సిఫార్సులకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే లబ్ధిదారుల ఎంపికలో సిఫార్సులకే ప్రాధాన్యత ఉంటుందనే చర్చ జరుగుతోంది.

కూటమి ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి యూనిట్లకు రాయితీ రుణాలు మంజూరు చేస్తామని ప్రకటించింది. రుణ దరఖాస్తుకు గడువు ముగిసింది. బిసిలకు కేటాయించే 1606 యూనిట్లకు 16,513 మంది, 517 కాపు కార్పొరేషన్ రుణాలకు 7,087,368 ఇ బిసిల యూనిట్లకు 1693 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 7,124 యూనిట్లకుగాను రూ.62.20 కోట్ల మేర రుణాలు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ రుణాలకు 30,575 మంది దరఖాస్తు చేశారు. ఏప్రిల్ మొదటి వారంలోపు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడానికి అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. యూనిట్ ప్రాతిపదికన అత్యల్పంగా రూ.50 వేల నుంచి అత్యధికంగా రూ.5 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తారు. లబ్ధిదారులకు ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇస్తుంది. జిల్లాలో 7,124 మందికి బ్యాంకులు రూ.31.10 కోట్ల మేర రుణాలు మంజూరు చేయాల్సి ఉంటుంది. రాయితీ నగదు రూ.31.10 కోట్లను ప్రభుత్వం విడుదల చేయాలి. 5,282 టైలరింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం యూనిట్లకు 4,633 మంది దరఖాస్తు చేశారు. కుట్టు మిషన్ మెటీరియల్ తదితరాలకు ఒక్కో లబ్ధిదారునికి ప్రభుత్వం రూ.25 వేలు అందిస్తుంది.

సిఫార్సులకే ప్రాధాన్యత

మండలాల్లో ఎంపిడివోలు, నగరపాలక, మున్సిపాల్టీల్లో కమిషనర్ల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. రుణ లక్ష్యం తక్కువగా ఉండటం, అత్యధిక స్థాయిలో దరఖాస్తులు రావడంతో లబ్ధిదారుల ఎంపిక సంక్లిష్టంగా మారింది. ఈ క్రమంలోనే కొందరు దరఖాస్తుదారులు అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ఆశ్రయిస్తున్నారు. ఎంపిడివోలు, కమిషనర్లకు ఫోన్లు చేయిస్తున్నారు. ఈక్రమంలో లబ్ధిదారుల ఎంపికలో సిఫార్సులకే ప్రాధాన్యత ఇస్తారనే చర్చ జరుగుతోంది.

ఆస్తి పన్ను రాయితీపై విశేష స్పందన : కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిల వడ్డీపై 50 శాతం రాయితీకి విశేష స్పందన వచ్చిందని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డీపై 50 శాతం రాయితీ కేవలం ఈనెల ఆఖరు వరకే ఉందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం వరకు విఎంసి పరిధిలో రూ.10.50 కోట్ల పన్ను బకాయిలను వసూలు చేసినట్లు తెలిపారు. ఈనెల 31వ తేదీలోపు ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలు చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీని పొందవచ్చని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం నగర పరిధిలో గల 13 క్యాష్ కౌంటర్లు ఉదయం 6 నుండి రాత్రి 9 గంటల వరకు, అలాగే 286 సచివాలయాల్లో ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల వరకు క్యాష్ కౌంటర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

29-3-2025 శనివారం

ఇఫ్తార్ (సాయంత్రం) : 6.25

29-03-2025 ఆదివారం

సహర్ (ఉదయం) : 4.47

కోల్డ్ స్టోరేజి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లాకార్యదర్శి డివి కృష్ణ డిమాండ్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తిరుమలగిరి కోల్డ్ స్టోరేజీలో 400 మంది రైతులకు సంబంధించిన 40 వేల టిక్కీల పంట అగ్నికి ఆహుతైందని, తక్షణమే ప్రభుత్వం పంటనష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి.కష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని సాయి తిరుమలగిరి కోల్డ్ స్టోరేజీని శుక్రవారం సిపిఎం నేతలు పరిశీలించారు. ఈసందర్భంగా డివి కష్ణ మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీలో అగ్ని ప్రమాదం జరిగి ఐదు రోజులవుతున్నా ఇటు ప్రభుత్వంగానీ, అటు యాజమాన్యంగానీ స్పందించకపోవడం దారుణమన్నారు. ముందుగానే యాజమాన్యం 19 మంది రైతుల పేరుతో రూ.6.60 కోట్ల మేర బ్యాంకు రుణం తీసుకోవడం, అగ్ని ప్రమాదానికి ముందు కొంత సరుకును తీసి తరలించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. జిల్లా అధికారులు, కలెక్టర్ అగ్ని ప్రమాదానికి గురైన కోల్డ్ స్టోరేజీని సందర్శించి నష్టపోయిన రైతులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. సన్న, చిన్నకారు, రైతు, కౌలు రైతులు ధర లేక పండిన పంటను కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేసుకున్నారని, ఈ పంట అగ్నికి ఆహుతికావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. క్వింటా మిర్చికి రూ.20వేల చొప్పున అందించాలని డిమాండ్ చేశారు.

మార్కెట్ యార్డ్ సహాయ కార్యదర్శితో మాట్లాడుతున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ తదితరులు

మార్కెట్ యార్డ్ సహాయ కార్యదర్శి భాస్కరరావును కలిసిన నేతలు

పట్టణంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మార్కెట్ యార్డ్ సహాయ కార్యదర్శి భాస్కరరావును సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా భాస్కరావు మాట్లాడుతూ తమకు ఇంకా రెండు రోజులు సమయం పడుతుందని, అన్ని వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, మండల, పట్టణ కార్యదర్శి ఎస్.నాగమణి, నాయకులు కోటా కృష్ణ, దంతాల నరేంద్ర, కె.లింగారావు, కోట రవికుమార్, షేక్ గౌస్‌మియా, షేక్ మీరా సాహెబ్, రావెళ్ళ శేషు, వివి రాంప్రసాద్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిబ్బందికి వేసవి కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : వేసవిలో ట్రాఫిక్ సిబ్బందికి నాణ్యమైన మిల్టన్/సెల్లో వాటర్ బాటిల్, ఎలేక్ట్రాల్ సాచేట్స్, నాప్కిన్స్, ఫాస్ట్ ట్రాక్ కళ్ళజోడు, వాటిని క్యారీ చేయడానికి బ్యాగ్ తదితర వస్తువులతో కూడిన కిట్ బ్యాగ్‌ను ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమీషనర్ ఎస్ వి.రాజ శేఖర్ బాబు శుక్రవారం అందజేశారు. దాతలు డాక్టర్ రమేష్ (ఆస్టర్ రమేష్ హాస్పిటల్), లక్ష్మణ చౌదరి (హరివిల్లు యజమాని) సౌజన్యంతో వీటిని ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపిఎం కృష్ణ మూర్తి నాయుడు, ట్రాఫిక్ ఎడిసిపి ఎ.వి.ఎల్.ప్రసన్న కుమార్, డిసిపిలు కె.జి.వి.సరిత, డిసిపి అడ్మిన ఎస్.బి.టి.ఉదయరాణి, డిసిపి ప్రసాద్, ఎసిపిలు, ట్రాఫిక్ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

పేరు మార్పు / సవరణ

నేను దాసరి రమేష్ S/o. దాసరి రామకోటి, నివాసం: 53-4-11బి, సొసైటీ క్వారీ, క్రీస్తురాజపురం, సున్నపుబట్టీల సెంటర్, విజయవాడ. నా కుమారుడు యొక్క పూర్వపుపేరు దాసరి రీయాన్ ఇప్పుడు కొత్తగా పేరు మార్పు చేసిన తర్వాత దాసరి జెరెమియ S/o దాసరి రమేష్ **(DASARI JEREMIAH S/o DASARI RAMESH)** గా మార్పు చేయటం జరిగినది. నేటి నుండి నా కుమారుడు పేరు **DASARI JEREMIAH S/o DASARI RAMESH)** గా పిలవబడును.

CHANGE OF NAME

I, MALPURI TRINADHA RADHA KRISHNA (Old Name), S/o DHANA KOTESWARA RAO, resident of D.No.2-57, Bapulapadu Mandalam, Koyyuru, Krishna District (A.P)-521105. I have changed my name from MALPURI TRINADHA RADHA KRISHNA (Old Name) to MULPURI TRINADHA RADHA KRISHNA (New Name). Henceforth, I will be called and known as MULPURI TRINADHA RADHA KRISHNA for all purposes.

IN THE COURT OF THE HON□BLE 14TH ADDL. DISTRICT JUDGE CUM ADDL. FAMILY COURT AT : VIJAYAWADA
FCOP : 863/2024

Between :-
1) Kandrakonda Yagna Priya Bhavani
@ Mutyala Yagna Priya Bhavani
2) Kandrakonda Vakya Swarupa (Minor)
(Petitioner No.2 is being minor rep. by her mother and natural Guardian i.e.
1st Petitioner) ..... Petitioners
And
Kandrakonda Paul Swaroop... Respondent
To,
Kandrakonda Paul Swaroop, S/o Srinivasa Rao, Hindu, age about 26 years, R/o D.No. 27-43, Mutyalamma Cheruvu, Kondapalli, Krishna District, now NTR District - 521123

పై నెంబరు కేసులో శ్రీ కోర్టువారు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేస్తూ ఉండటంతో శ్రీ కోర్టువారు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, పై నెంబరు కేసు పై తెలిపిన కోర్టు నందు 22-4-2025వ తేదీన వాయిదా అయివున్నది. కావున ఆ రోజున మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 22-4-2025

Kurapati Anantha Babu,
Polisetty Santha Ram,
Advocates, Vijayawada.
Ph : 9848458237, 9866224410.

గ్రామ పంచాయితీ కార్యాలయం- గుర్విందగుంట
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: /2025 **తేదీ: 28.03.2025**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, గుర్విందగుంటగ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2025 నుండి ది. 31-3-2026 వరకు అనగా ఒక సం॥ కాలంనకు పనిచేయుటకు ది. 29-3-2025 వ తేదీ శనివారం ఉదయం 10-30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 12-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హామీపత్రం చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రము
1.	రక్షిత మంచినీటి సరఫరా మోటారు ఆపరేటర్ మరియు వీధి దీపముల నిర్వహణ-1 (ఒకవ్యక్తిసేవలు	ది.01-04-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రము

నోట్:1. గతములో పంచాయితీ నందు పనిచేసిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 3.పంచాయితీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లించబడును. 4.టెండర్లు స్వీకరించుటకు,తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 5.సంబందిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 6.సింగిల్ టెండర్లు అమోదించబడవు.

సం॥ దుంగా కోటేశ్వరమ్మ
సర్పంచ్
గ్రామపంచాయతీ, గుర్విందగుంట

సం॥ యం.విజయ్‌కుమార్
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, గుర్విందగుంట

గ్రామ పంచాయితీ కార్యాలయం- మహేశ్వరపురం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: /2025 **తేదీ: 28.03.2025**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, మహేశ్వరపురం గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2025 నుండి ది. 31-3-2026 వరకు అనగా ఒక సం॥ కాలంనకు పనిచేయుటకు ది. 29-3-2025 వ తేదీ శనివారం ఉదయం 10-30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 12-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హామీపత్రం చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రము
1.	రక్షిత మంచినీటి సరఫరా మోటారు ఆపరేటర్ మరియు వీధి దీపముల నిర్వహణ-1 (ఒకవ్యక్తిసేవలు	ది.01-04-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రము

నోట్:1. గతములో పంచాయితీ నందు పనిచేసిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 3.పంచాయితీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లించబడును. 4.టెండర్లు స్వీకరించుటకు,తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 5.సంబందిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 6.సింగిల్ టెండర్లు అమోదించబడవు.

సం॥ జువ్వనపూడి రాజు
సర్పంచ్
గ్రామపంచాయతీ, మహేశ్వరపురం

సం॥ డి.హెచ్.శ్రీనివాసరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, మహేశ్వరపురం

గ్రామ పంచాయితీ కార్యాలయం- రావులపాడు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: /2025 **తేదీ: 28.03.2025**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, రావులపాడు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2025 నుండి ది. 31-3-2026 వరకు అనగా ఒక సం॥ కాలంనకు పనిచేయుటకు ది. 29-3-2025 వ తేదీ శనివారం మధ్యాహ్నం 2 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హామీపత్రం చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రము
1.	రక్షిత మంచినీటి సరఫరా మోటారు ఆపరేటర్ మరియు వీధి దీపముల నిర్వహణ-1 (ఒకవ్యక్తిసేవలు	ది.01-04-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రము

నోట్:1. గతములో పంచాయితీ నందు పనిచేసిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 3.పంచాయితీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లించబడును. 4.టెండర్లు స్వీకరించుటకు,తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 5.సంబందిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 6.సింగిల్ టెండర్లు అమోదించబడవు.

సం॥ గోళ్ళ సోమేశ్వరరావు
సర్పంచ్
గ్రామపంచాయతీ, రావులపాడు

సం॥ డి.హెచ్.శ్రీనివాసరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, రావులపాడు

గ్రామ పంచాయితీ కార్యాలయం- కోనాయపాలెం
చందర్లపాడు మండలం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. ఎ/01//2025 **తేది: 28-03-2025**

ఎన్‌టిఆర్ జిల్లా, చందర్లపాడు మండలం, కోనాయపాలెం గ్రామపంచాయతీ పరిధిలో 2025-26 సం॥నకు అనగా ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు ది.29-3-2025న ఉదయం 11 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు, షరతులకు ఈ కార్యాలయం పనిచేయు వేళల్లో తెలుసుకొనగలరు.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ-2	ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.2000/-
2.	త్రాగునీటి సరఫరా-1	-డిటో-	
3.	వీధి దీపాల నిర్వహణ -2	-డిటో-	

సం॥ మార్కపూడి వెంకట్రావమ్మ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, కోనాయపాలెం

సం॥ కె.నాగరాణి
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, కోనాయపాలెం

గ్రామ పంచాయితీ కార్యాలయం- తుర్లపాడు
చందర్లపాడు మండలం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. ఎ/01//2025 **తేది: 28-03-2025**

ఎన్‌టిఆర్ జిల్లా, చందర్లపాడు మండలం, తుర్లపాడు గ్రామపంచాయతీ పరిధిలో 2025-26 సం॥నకు అనగా ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు ది.30-3-2025న ఉదయం 10 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు 2 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు, షరతులకు ఈ కార్యాలయం పనిచేయు వేళల్లో తెలుసుకొనగలరు.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ-2	ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.2000/-
2.	త్రాగునీటి సరఫరా-2	-డిటో-	
3.	వీధి దీపాల నిర్వహణ -2	-డిటో-	

సం॥ వి.జయమ్మ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, తుర్లపాడు

సం॥ కె.నాగరాణి
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, తుర్లపాడు

గ్రామపంచాయతీ కార్యాలయం, కూడేరు
పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.నిల్/2025 **తేది : 28-03-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, కూడేరు గ్రామపంచాయతీ నందు 2025-26 సం॥నకు ఈ దిగువ తెలపబడిన పనులు నిర్వహణకు గాను ది. 01-04-2025వ తేదీ ఉదయం 11-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు హాజరైన టెండరుదార్ల సమక్షంలో మధ్యాహ్నం 2-00 గం.లకు టెండరుల తెరువబడును. మిగిలిన వివరాలు పంచాయతీకార్యాలయం పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరములు	కాలము	ధరావత్తు రూ.
1.	పారిశుధ్య సిబ్బంది-2	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	గ్రూపు టెండర్లు రూ.5000/- లేదా వ్యక్తిగత టెండర్లకు రూ.1000/-లు లేదా హామీపత్రం
2.	పిడబ్ల్యుఎస్ మోటార్ ఆపరేటర్-3		
3.	ఎలక్ట్రీషియన్-1		

గమనిక : ఎలక్ట్రీషియన్ మోటారు ఆపరేటరు టెండర్లు అనుభవం వున్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు గ్రామపంచాయతీ ఆమోదం లోబడి మాత్రమే టెండర్లు ఆమోదించబడును.

సం/- వీర్ల నాగరాజు
సర్పంచ్,
గ్రామపంచాయతీ, కూడేరు

సం/- లోయ లక్ష్మీ నాంచారయ్య,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, కూడేరు

గ్రామపంచాయతీ కార్యాలయం, చందాపురం
నందిగామ మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. **తేది : 24-03-2025**

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం చందాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2025-26 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 29.3.2025 వ తేదీన ఉదయం 12.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మధ్యాహ్నం గం. 3.00.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కాలపరిమితి... 01-4-2025 నుండి 31.3.2026 వరకు

వ.నెం.	పని వివరములు	ధరావత్తు రూ.
1.	పారిశుధ్య పనులు నిర్వహణ కు 01	రూ. 1000/-
2.	వీది విద్యుత్ దీపాలు నిర్వహణ 01	రూ. 1000/-
3.	మంచినీటి నిర్వహణ కు 01 రూ.	1000/-

గమనిక : 1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును
3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు.
4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం/- చిరుమామిళ్ళ చందన
సర్పంచ్,
గ్రామపంచాయతీ, చందాపురం

సం/- అంబటి సురేష్‌బాబు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, చందాపురం

IN THE COURT OF THE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 4548 of 2021

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, ...Plaintiff
And
Sri.P.Surendra Krishna Rao ...Defendant
To
Sri.P.Surendra Krishna Rao, S/o. Suryprakasa Rao, Aged about 59 Years, Occ: Employee, R/o. H.No.1-170/13, Ramavarappadu, Vijayawada, A.P-521108. & Telangana State Seeds Development Co.Ltd., JeedImetla Rd, IDA Jeedimetla, Sriram Nagar, Jeedimetla, Hyderabad, Telangana 500055..

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs 17,78,571-24ps to wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 07-05-2025.

In case of your failure to attend before the Court on 07-05-2025 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T.Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,

నోటీసు
మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS. No : 5/2008

Between:-
చెరుకూరి పోలేరు ....పిటిషనర్
V/s
తాటి వరలక్ష్మి వగైరా ...... రెస్పాండెంట్స్
D11)
తాటి వెంకటేష్, S/o లేటు తాటి వెంకట రమణరావు, వయసు 38 సం.లు,హిందూ, వ్యాపారం, R/o చిన్నగంజాం, చీరాల DMC.

పై నెంబరు దావాను వాది దావా పరిహారం నిమిత్తం దాఖలు చేయగా, సదరు దావాలో మీ నోటీసు నిమిత్తం ది10-04-2025వ తేదీకి శ్రీ కోర్టువారు వాయిదా వేసినారు, కావున మీరు ది10-04-2025వ తేదీన శ్రీకోర్టునందు ఉదయం గం. 10-30 లకు మీరు స్వయముగా గాని, లేదా వకీలు ద్వారా గాని శ్రీ కోర్టునందు హాజరై మీ ఆక్షేపణ తెలియజేయని ఎడల, పై పిటిషన్లు మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //

వాయిదా తేదీ: 10-04-2025

A.సత్యనారాయణ,
అడ్వొకేట్, చీరాల

పి-4 సర్వేను సజావుగా పూర్తి చేయాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నిరుపేదల అభ్యున్నతికి తోడ్పడే పి-4 సర్వేను వచ్చే వారంలోగా సజావుగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఏపీ మాస్ బంద సభ్యులను ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏపీ మాస్ అధ్యయన బందంతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించి నిరుపేదల పి 4 సర్వే కార్యక్రమం పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పేదరిక నిర్మూలనలో భాగంగా దాతలు, ప్రభుత్వము, ప్రజల భాగస్వామ్యంతో పి-4 సర్వే ని గుడ్లవల్లేరు మండలం లోని కూచికాయలపూడి గ్రామంలో ప్రయోగాత్మకంగా చేపట్టిందన్నారు. ఆ సర్వేలో 80 శాతం వరకు సజావుగా కుటుంబ వివరాలు సేకరించారని, మిగిలిన 20 శాతం వివరాలను వచ్చే వారంలోగా పూర్తిగా సేకరించా లన్నారు. అందులో ముఖ్యంగా ఏ కుటుంబానికి ఏ కనీస అవసరాలు లేవు, ఏ జీవనోపాధి కల్పిస్తే వారు వద్ధిలోకి వస్తారు వంటి వివరాలను ముఖ్యంగా సేకరించాలన్నారు. వారి ఇల్లు మధ్యలో ఏమైనా ఆగిపోయాయా, అలా ఉంటే వారికి నిధులు సమకూర్చి ఇల్లు కట్టించడం లేదా పిల్లల చదువు మధ్యలో ఆగిపోయి ఉంటే ఏదో ఒక మార్గం కల్పించడం, ఏ రకమైన జీవనోపాధి అవసరమో తెలుసుకొని ఆ జీవనోపాదులకు కావలసిన ఆర్థిక సహాయం అందించడం వంటి విషయాల పైన సమగ్రంగా వివరాలు సేకరించా లన్నారు. వారికి ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నా వాటి వివరాలను కూడా సంగ్రహించాలన్నారు. అందరిని ఒక పోర్టల్లోకి తీసుకొని వచ్చి దాతలు అయిన మెగా ఇంజనీరింగ్ యాజమాన్యం వారి సహకారంతో సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, ఏపీ మాస్ అధ్యయన బందం నాయకురాలు ఏ కళామణి, డివిజనల్ పంచాయతీ అధికారి పి సుజాత పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా : వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఘంటసాల : ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలోని ఇసుక క్వారీ నుంచి ఇసుకను అవనిగడ్డకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కరిమిశెట్టి నరేంద్ర బాబు (నాని) తీసుకుని బయలుదేరారు. కరకట్ట ఎక్కి కొంత దూరం వచ్చే సరికి ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి పంట కాలువలోకి ట్రాకర్ దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నాని తీవ్రంగా గాయపడటంతో 108 వాహనంలో రేపల్లె తీసుకెళ్తున్న క్రమంలో మార్గమద్యలో నాని మృతి చెందారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు అవివాహితుడు.

వేడుకల్లో పాల్గొన్న అధికారులు

ఉయ్యూరు బస్టాండ్‌లో ఫీడింగ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు బస్ స్టాండ్ ఆవరణలో మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన తల్లులు శిశువులకు పాలిచ్చేందుకు(ఫీడింగ్ సెంటర్) అవసరమైన గదిని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎన్ రాణి, 9వ వార్డు కౌన్సిలర్ వూర శ్రీవాణితో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రదేశాల్లో శిశువు లకు తల్లులు పాలిచ్చేందుకు అసౌకర్యం కలుగుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం ఆదేశాల మేర బస్టాండ్లో శిశువులకు పాలిచ్చు గది ఏర్పాటుచేసి ప్రారంభించామన్నారు. అవసరంలేని పురిటి శిశువులను చెత్తకుండీలు, పొదల్లో ఎక్కడ పడితే అక్కడ పారవేయకుండా బస్ స్టాండ్లో ఏర్పాటుచేసిన ఊయలలో ఉంచితే వారిని జాగ్రత్త చేసి అవసర మైన వారికి దత్తతకు ఇచ్చేందుకు క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు తహసీల్దార్ ఎం సురేశ్ కుమార్, ఉయ్యూరు కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, ఐసీడీఎస్ కంకిపాడు సీడీపీవో బేబీ సుకన్య, సూపర్ వైజర్ బేబీ సరోజిని, ప్రశాంతి, వూర కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా యూనివర్సిటీలో ఉగాది వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మానవుడి జీవితానికి అన్ని వేళలా ఆయువు పోస్తున్న ప్రకృతి ప్రసాదిస్తున్న షడ్రుచుల సమ్మేళనం ఉగాది అని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు అన్నారు. రసాయన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినఉగాది వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితంలో మంచి, చెడు, భాధ, సంతోషం ఎలా వుంటాయో షడ్రుచుల ఉగాది పచ్చడి లో అన్ని రుచులు ఉంటాయన్నారు. మామిడి తోరణాలు, పుల మాలలు, పుల కుండీల అలంకరణలతో ఉగాది శోభ ఉట్టి పడేలా ఆకర్షణీయంగా వేదిక ప్రాంగణం ను తీర్చిదిద్దారు.విభాగ అధిపతి డా. పి.సుజాత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా. వీరబ్రహ్మాచారి, డా. అనిల్, డా. పుష్పలత, డా. రవి, డా.రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : క్షమ, దయ, సేవా, సహాయం వంటి సుగుణాలను నేటి యువతరానికి అలవాటుగా చేసేందుకు లయన్స్ క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సేవా కార్యక్ర మాల్లో వారిని భాగస్వాములు చేయాలని ఉయ్యూరు అసిస్టెట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆయేషా అన్నారు. రంజాన్ మాసం ఉపవాస దీక్షలను పురస్కరించుకుని యలన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం తేజడిజిటల్స్ ఆవరణలో పేద ముస్లిం కుటు ంబాలకు నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో లయన్స్ క్లబ్ అధ్యక్షు డు నేరెళ్ల తేజ ఆధ్వర్యంలో ముస్లింలకు నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీచేయడం అభినందనీ యమన్నారు. టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అక్బర్ భా షా, లయన్స్ జిల్లా ట్రెజరర్ నూకల సాంబశివరావు, జోన్ చైర్పర్సన్ ఎండి ఇస్మాయిల్, సెక్రటరీ రాంబాబు, ట్రెజరర్ దినవహి ప్రసాద్, నల్లా శ్రీనివాసరావు, నేరెళ్ల వేణు, సాయికష్ణ తదితరులు పాల్గొని సేవలందించారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు డైట్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్, గుడివాడ డి.ఎస్.పి ధీరజ్ వీనిల్ , సీఐ సోమేశ్వరరావు ఆదేశాల మేరకు సబ్ డివిజనల్ శక్తి టీమ్ సభ్యులు తో కలిసి విద్యార్థిని లకు విమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, మహిళా రక్షణ, డయల్ 112, 1930 మొదలైన విషయాలు పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వి.వి సత్యనారాయణ, కళాశాల అధ్యాపకులు, ఉమెన్ పోలీసులు పాల్గొన్నారు.

నేడు ఉయ్యూరులో రుణమేళా

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మండల పరిధిలోని గ్రామాల్లోని ఈ.బి.సి, కాపు, రెడ్డి, బి, సి, వైశ్య, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు ఆర్జీ చేసుకొన్న అర్జీ దారులకు ఈనెల 29వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి మండల పరిషత్ కార్యాలయములో క్రెడిట్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శేషగిరిరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో ఉన్న బ్యాంకు అధికారులు, సెలక్షన్ కమిటీ సభ్యులు పాల్గొని అర్హులైన వారిని ఎంపిక చేస్తారని, దరఖాస్తు చేసుకొన్న వారందరు ఈ క్రెడిట్ క్యాంపుకు హాజరు కావాలని తెలిపారు.

నిల్వ ఉంచిన రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - నాగాయలంక : మండలం తలగడదీవి రెవెన్యూ పరిధిలోని బరంకుల వంతెన వద్ద భోగాది సోమశేఖర్ (చిన్నారి) కి చెందిన రేకుల షెడ్డులో అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉంచారన్న సమాచారంతో రెవిన్యూ సిబ్బంది, పిడిఎస్ డి టి ఖాసింబాబు, పోలీస్ సిబ్బంది సోదాలు నిర్వహించారు. అక్రమంగా నిల్వ ఉంచిన 20 బస్తాలు రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గోడౌన్ యజమాని పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఖాసీంబాబు తెలిపారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి -నందివాడ : మండలంలోని జనార్దనపురంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పద్దెనిమిది మందిపై ఈనెలలో కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి లక్ష ఎనభై వేల రూపాయిలు నగదు కట్టించినట్లు ఎస్ఐ శ్రీనివాసు తెలిపారు. వాహనదారులు విధిగా రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా వాహన సంబంధిత రికార్డులు హెల్మెట్ కలిగి ఉండాలి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాలి మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్ఐ కె .శ్రీనివాసు అన్నారు.

బహిరంగ వేలం పాటలు

ప్రజాశక్తి మోపిదేవి (మచిలీపట్నం) : మోపిదేవి గ్రామంలో ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ఒక సంవత్సర కాలం పరిమితి గాను వివిధ కేటగిరిలో లైసెన్స్ హక్కులకు బహిరంగ వేలం పాట నిర్వహించారు.వాహన పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను లైసెన్స్ హక్కునకు మోపిదేవికి చెందిన కొల్లి మురళీకృష్ణ 15 లక్షల 40 వేల రూపాయలకు లైసెన్స్ పొందారు. క్లోక్ రూమ్ (యాత్రికుల వస్తు సామాగ్రి సెల్ఫోన్లు) భద్రపరిచే లైసెన్స్ హక్కును కొల్లి మురళీకష్ణ 7 లక్షల 52 వేల రూపాయలకు పొందారు. వేలంపాటను పాట దారులు, గ్రామస్తులు, భక్తుల సమక్షంలో డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, ఆలయ సిబ్బంది కోడూరు గ్రూపు దేవాలయాల కార్యనిర్వాహణాధికారి చోరగుడి సుధాకర్ రావు పర్యవేక్షణలో నిర్వహించారు.

పన్నుల వసూళ్లతో పంచాయతీల అభివృద్ధి

- జిల్లా పంచాయతీ అధికారిణి జె.అరుణ

పన్నుల వసూళ్లు పరిశీలిస్తున్న అరుణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పెండిగ్ లో గ్రామ పంచాయతీల బకాయిలు నూరు శాతం వసూళ్లు చేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారిణి డాక్టర్ జె అరుణ సిబ్బందిని ఆదేశించారు . శుక్రవారం పామర్రు లో పన్నులు వసూళ్ల తీరును ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. తనిఖీలో ఇంటి పన్నుల వసూళ్ల రికార్డులు పరిశీలించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు, పన్నేతరలు ఈనెల 31 లోపు వంద శాతం వసూళ్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారిం చాలని సిబ్బందికి సూచించారు. అలాగే మురుగునీరు, వ్యర్థాలను రోడ్లపై వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీపరిధిలో పరిసరాల ను ప్రతి రోజు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ప్రజలకు తడి,పొడి చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కల్పించారు. సకాలంలో పన్నులు చెల్లించి పంచాయతీ అభివద్ధికి సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రజలు ఇంటి పన్నులు వత్తి పన్నులు ఇతర పంచాయతీగా జమ చేయవలసిన పనులను స్వర్ణ పంచాయతీ యాప్‌లో గాని క్యూఆర్ కోడ్లో గాని చెల్లించవచ్చునన్నారు. తొలుత గఫార్ సెంటర్లో పలు గహాలు మరియు దుకాణాల వారి వద్ద నుంచే స్వయంగా ఆమె పన్ను బకాయిలను వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి కిషోర్,కార్యదర్శి సలీమ్,సిబ్బంది, పాల్గొన్నారు.

మిర్చి రైతుల కష్టం బుగ్గిపాలు

కన్నీళ్లు మిగిల్చిన 'తిరుమలగిరి' - రోడ్డున పడ్డ కుంటుబాలు

ఇంకా ఆదుకోని ప్రభుత్వం, యాజమాన్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట సమీపంలో గల సాయి తిరుమలగిరి కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్నిప్రమాదం....రైతుల కష్టాన్ని బుగ్గిపాలు చేసింది. ఎంతో ఆశతో సాగుచేసిన వారికి కన్నీళ్లే మిగిలాయి. వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇక్కడ నిల్వ ఉంచిన పంటలకు బీమాలేదని తెలియటంతో రైతన్నల గుండె ఆగినంత పనవుతోంది. అగ్నికి కోల్డ్ స్టోరేజ్ నేలమట్టమై రూపురేఖలు లేకుండా పోయింది. అగ్ని ప్రమాదం జరిగి ఐదు రోజులవుతున్నా ఇటు ప్రభుత్వం కాని, అటు యాజమాన్యం కానీ స్పందించకపోవడం దారుణం. జగ్గయ్యపేట నియోజకవర్గంలో వత్సవాయి, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట మండలాల్లోని మిర్చి 5,500 హెక్టార్లలో, కంది 181 హెక్టార్లలో పండుతుంది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మిర్చి పంటకు తెగుళ్ల, కౌలు ఎక్కువ. కానీ పంట గిట్టుబాటు ధర మాత్రం తక్కువగానే ఉంది. రైతులు, కౌలు రైతులు పొలాలను దీనిని సాగుచేశారు. కౌలు రైతులు ఎకరం రూ.25 వేల నుండి రూ.30 వేల వరకు కౌలు చెల్లించి మిర్చిని సాగు చేశారు. అయితే ఈ సంవత్సరం సైతం పూత రాలిపోవడం, ఆకులు, పిందెలు నల్లగా మాడిపోవడం, ఏరుకుళ్ల తెగులు వంటి వాటితో రైతులకు అదనంగా పెట్టుబడి అయింది. దీనికితోడు పంట దిగుబడి సైతం తగ్గింది. ప్రభుత్వం మిర్చి క్వింటాకు రూ.11,500 మాత్రమే గిట్టుబాటు ధర ప్రకటించింది. ఆశలపై నీళ్ల చల్లింది. గత సంవత్సరం రూ.20 వేల వరకు ధర ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే రూ.8,500 తక్కువ ధర ఉంది. దీంతో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ధర తక్కువగా ఉండటంతో మంచి రేటు వచ్చిన తర్వాత అమ్ముకోవచ్చని ఆలోచనతో తిరుమలగిరి కోల్డ్ స్టోరేజీలో సుమారు 400 మంది రైతులు 35వేల టిక్కీల మిర్చితోపాటు కందిపప్పు, కందులు, బొబ్బర్లు, ఉప్పు సెనగలు వంటి పంటలను నిల్వ ఉంచారు. జగ్గయ్యపేట పట్టణం, మండలంలోని గౌరవరం వంటి గ్రామాలతోపాటు వత్సవాయి మండలం భీమవరం, మక్కపేట, వత్సవాయి, మంగోల్లు, ఇందుగపల్లి, రామచంద్రపురం, గేచుపాలెం తదితర గ్రామాలు, తెలంగాణ రాష్ట్రం దొండపాడు గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు ఈ కోల్డ్ స్టోరేజీలో తమ పంటలను నిల్వ ఉంచారు.

అగ్ని ప్రమాదంతో నష్టపోయిన రైతులు

అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు

ప్రమాదానికి ముందు గత ఫిబ్రవరిలో కోల్డ్ స్టోరేజి యాజమాన్యం 19 మంది రైతుల పేరుతో రూ.6.60 కోట్ల మేర జగ్గయ్యపేట యూనియన్ బ్యాంక్‌లో రుణం తీసుకుంది. ప్రమాద సమయంలో స్టోరేజి యాజమాన్యం అక్కడే ఉంది. ప్రమాదానికి ముందు యాజమాన్యం కొంత సరుకును లారీల్లో అక్కడి నుంచి తరలించింది. ఫిబ్రవరిలోనే స్టోరేజీలో ఉన్న సరుకుకు బీమా రెన్యువల్ చేయించకపోవడం వంటివి చూస్తే పలు అనుమానాలకు తావిస్తోంది. ఈనెల 24వ తేదీ అర్ధరాత్రి సంభవించిన అగ్నిప్రమాదంతో అది దశలవారీగా నేలమట్టమైంది. నిల్వ ఉన్న పంటలు దగ్ధమయ్యాయి. కోల్డ్ స్టోరేజ్ భవనం విలువ రూ.2.5 కోట్లు, పంట నష్టం సుమారు రూ.12.5 కోట్లు మొత్తం రూ.15 కోట్లు నష్టం వాటిలినట్లు అధికారులు అంచనా వేశారు. అధికారిక కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం జగ్గయ్యపేట వచ్చిన హోంమంత్రి వంగలపూడి అనితను కోల్డ్ స్టోరేజీ బాధిత రైతులు కలిసి తమను ఆదుకోవాలని కోరారు. కోల్డ్ స్టోరేజీని మంత్రి పరిశీలిస్తారని భావించినా ఆమె పరిశీలించకపోవడంతో రైతులు కొంత అసహనం వ్యక్తం చేశారు.

నిబంధనలు పాటించకపోవటమే ప్రమాదానికి కారణం

రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు

కోల్డ్ స్టోరేజీలో సరైన నిబంధనలు పాటించకపోవడం వల్లే ప్రమాదం జరిగింది. 12 రోజుల క్రితం పంటలకు బీమా అయిపోయినా యాజమాన్యం పట్టించుకోలేదు. సోమవారం రాత్రి 11 గంటలకు సమయంలో యాజమాన్యం కోల్డ్ స్టోరేజి వద్ద ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. నష్టపోయిన రైతులు, కౌలు రైతుల పంటలకు కౌలు, బ్యాంకు రుణాలు, కూలీలకు డబ్బులు ఇంకా చెల్లించాల్సి ఉంది. దీంతో వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

రూ.20 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి

కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు

ప్రమాదంలో నష్టపోయిన మిర్చి రైతులకు క్వింటాకు రూ.20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టాన్ని అంచనా వేయాలి.

ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

పెనుగొండ శ్రీనివాసరెడ్డి, రైతు

అగ్ని ప్రమాదం జరిగి ఐదు రోజులవుతున్నా ఇంతవరకు ప్రభుత్వంగానీ, యాజమాన్యంగానీ స్పందించకపోవడం దారుణం. 400 టిక్కీల మిర్చి స్టోరేజీలో నిల్వ ఉంచాను. నా పంటంతా అగ్నికి ఆహుతైంది. ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి.

1050 బస్తాలు స్టోరేజీలో పెట్టాను

: నూకపోగు దానియేలు, రైతు, వత్సవాయి

స్టోరేజీలో మొత్తం 1050 బస్తాలు పెట్టాను. సొంతంగా 4 ఎకరాలు సాగు చేసి పంటించిన 400 టిక్కీలతోపాటు మరో 600 టిక్కీల మిర్చి కొని అందులో ఉంచాను. అప్పుచేసి పంట సాగుకు పెట్టుబడి పెట్టాను. మిర్చి రేటు తక్కువ ఉండడంతో ధర వచ్చినప్పుడు అమ్ముకోవచ్చన్న ఉద్దేశంతో నిల్వ ఉంచాను. ప్రమాదం వాటిల్లటంతో మా కుటుంబం రోడ్డున పడింది.

ప్రమాదానికి ముందు ఒకరోజు మిర్చిని నిల్వ చేశా

షేక్ మౌలాలి, రైతు, భీమవరం

రెండెకరాలు కౌలుకు తీసుకొని మిర్చిని సాగు చేశా. ప్రతి సంవత్సరం నందిగామ సమీపంలోని శ్రీకష్ణ కోల్డ్ స్టోరేజీలో మిర్చిని నిల్వ చేస్తా. కానీ ఈ సంవత్సరం మా గ్రామ రైతులు ఎక్కువమంది సాయి తిరుమలలో స్టోరేజి చేయడంతో నేనూ ఈనెల 24న అక్కడికి వెళ్లి 33 బూరెలు స్టోర్ చేశాను. అదే రోజు అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. అంతకుముందు మూడు రోజులపాటు మిర్చిని అమ్మాలని చూశా. కానీ ఎవరూ కొనకపోవడం, ఎండలు ఎక్కువగా ఉండటంతో మంచి రేటు వచ్చిన తర్వాత అమ్ముకోవచ్చని నిల్వ ఉంచా. చివరికి ఇలా నష్టం వాటిల్లుతుందని అనుకోలేదు.

100 బస్తాలు కొని నిల్వ చేశా : నోముల శ్రీనివాసరావు, వ్యాపారి

మిర్చి రేటు తక్కువగా ఉండడంతో రూ.5 లక్షలతో 100 బస్తాలు కొనుగోలు చేసి 2 నెలల క్రితం ఈ కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేశా. తీరా ఇప్పుడు బీమా కూడా లేదంటున్నారు. దీంతో నేను రోడ్డున పడ్డాను. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలి.

రంగస్థల దినోత్సవం

ప్రజాశక్తి - తిరువూరు : ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని తిరువూరు పాత శివాలయంలోని త్యాగరాజ స్వామి గాన కళా వేదికపై తిరువూరు సత్యసాయి నాట్యమండలి ఆధ్వర్యంలో కళాకారులు నిర్వహించారు. శ్రీసీతారామాంజనేయ కళాపరిషత్తు స్థాపించిన గడ్డం సుబ్బారావు ప్రతి సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పౌరాణిక నాటక పోటీలు ఏర్పాటు నిర్వహించటం అభినందనీయమని తిరువూరు కళాకారులు కొనియాడారు. ఈ సందర్భంగా సుబ్బారావును, పసుపులేటి వెంకయ్యను వజ్రాల ఇందిరాను పాత కొట్టు మధుసూదన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు పాల్గొన్నారు.

నేషనల్ మజ్దూర్ యూనిటీ గేట్ మీటింగ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం డిపోలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జోనల్ కమిటీ పిలుపు మేరకు గేట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో చైర్మన్ కె.నరసింహారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రీజినల్ ప్రెసిడెంట్ డి.వి.రావు హాజరయ్యారు. విజయవాడ జోన్ పరిధిలో పలు రకాల అక్రమ సస్పెన్షన్లు, అక్రమ పనిష్‌మెంట్‌లు జరుగుతున్నాయన్నారు. జిఒ నెం1/2019 సర్క్యులర్‌కి వ్యతిరేకంగా అధికారులు వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఈ విషయంపై రావు మాట్లాడుతూ గతంలో ఈడికి వినతిపత్రం ఇచ్చామని అయినా స్పందించకపోవడంతో ఈ గేటు మీటింగ్ జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిపో అధ్యక్షులు బి.వి.ఆంజనేయులు, గ్యారేజ్ అధ్యక్షులు జి.షంకర్, కార్యదర్శి వి.కోటేశ్వరరావు, వికె.రావు, రీజినల్ ప్రచార కార్యదర్శి జి.రత్నకుమారి, డ్రైవర్ అసోసియేషన్ సెక్రటరీ జె.ఎస్.రావు, డిపో ప్రచార కార్యదర్శి ఎమ్‌సిహెచ్.మోహన్ కమిటీ నాయకులు శేఖర్, రాంబాబు, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలు జయప్రదం చేశారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కాచవరం గ్రామంలో పారిశుధ్య కార్మికులకు రంజాన్ పండగ సందర్భంగా మండల ప్రభుత్వ ఖాజీ షేక్ నాగుల్ మీరా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండగ ముఖ్య ఉద్దేశం సాటి వారికి సహాయపడటం అని, తమతో పాటు పేదవారు కూడా పండగ సంతోషంగా జరుపుకునేందుకు తమ వంతు సహాయం అందించాలని కోరారు. సంపాదించిన దాంట్లో ప్రతి ఒక్కరు విధిగా జకాత్ పంపిణీ చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో దేవుని ధైర్యంతో పాటు పుణ్య కార్యాలు చేయాలని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - తిరువూరు : తాము సాగుచేసు కుంటున్న సీలింగు భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని, శ్మశానవాటిక మంజూరు చేయాలని ఎర్రమాడు గ్రామ దళితులు కోరారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు పలు సమ్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు. ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలని, ఆగిపోయిన సచివాలయాన్ని పూర్తిచేయాలని, ఉపాధి పని రోజులు 200కు పెంచి రోజుకు రూ.600 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి నరసింహారావు, సీనియర్ నాయకుడు ఎస్.వెంకటేశ్వర్లు, గ్రామస్తులు బిజె. సుందరరావు, కొత్తపల్లి ముత్యాలరావు, కొత్తపల్లి చిన్న నాగేశ్వరావు, గంధం వెంకటరత్నం, మోదు గు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చెప్పులు దండ వేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - మైలవరం : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి తూర్పుగోదావరి జిల్లాలో చెప్పులు దండ వేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎంఎస్‌పి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావ్ విగ్రహాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఇంకొల్లు జమలయ్య, ఎలమర్తి నాగరాజు, కొంగల రామారావు, పాల్గొన్నారు.

వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వికలాంగులు సంఘటింతంగా ఉండి వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం స్వయం సహకార సంఘాలుగా ఏర్పడేందుకు ప్రభుత్వం తరపున ప్రోత్సహిస్తామని జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో అలింకో, స్వయం శక్తి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ, అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. అలెంకో, స్వయం శక్తి సంస్థ అనుసంధానంతో జిల్లా సహాయ సంచాలకులు కామరాజు చొరవ తీసుకొని 127 మంది వికలాంగులకు ఎంఎల్‌ఎ ద్వారా సుమారు 15 లక్షల విలువ కలిగిన మూడు చక్రాల బండ్లు, బ్యాటరీతో నడిచే మోటరు సైకిళ్ళు, వీల్ ఛైర్స్, చెవిటి మిషన్లు, ఇతర ఉపకరణాలు పంపిణీ చేశారు.

విద్యార్థిని అదృశ్యం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలులో ఏడో తరగతి చదువుతున్న బాలిక (12) అదృశ్యమైనట్లు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు స్కూల్ నుంచి సాయంత్రం వచ్చిన బాలిక ఇంట్లో బ్యాగ్ పెట్టి బయటకు వెళ్ళింది. రాత్రి 9 గంటలైనా ఇంటికి రాకపోవడంతో బాలిక తండ్రి పిర్యాదు చేశారు.

గుడ్లు పాడవకుండా ఎగ్ సెలెంట్, ఎగ్ స్టెండర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గుడ్లు పాడవకుండా, కుళ్ళిపోకుండా ఎక్కువ రోజులు పాటు నిల్వ ఉండేందుకు ఎగ్ సెలెంట్, ఎగ్ స్టెండర్ అందుబాటులోకి తీసుకు వచ్చినట్టు ఎగ్ సెలెంట్ ప్రాంతీయ హెడ్ విశాల్ నారాయణ స్వామి చెప్పారు. రింగ్ రోడ్డు వద్ద గల ఎగ్ ఫార్మర్స్ అసోసియేషన్ హాల్ నందు ఎగ్ రైతులకు అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్డు రైతులు నిరంతర సవాలును ఎదుర్కొంటున్నారన్నారు. కుళ్ళిన గుడ్లు. చెడిపోవడం వల్ల వధా అయిన జాబితా, కోల్పోయిన లాభాలు అసంతప్తి చెందిన కొనుగోలుదారులకు దారితీస్తుందన్నారు. ఇటువంటి సమస్యలన్నిటినీ అధిగమించేందుకు ఎగ్ సెలెంట్, ఎగ్ స్టెండర్ ఎంతో ఉపయోగకంగా ఉంటుందన్నారు. ఇది గుడ్డు షెల్ఫ్ జీవితాన్ని 30 రోజులకు పొడిగిస్తుందని, 42 డిగ్రీల సెంటిగ్రేట్, 75 శాతం తేమ వద్ద కూడా నిల్వ ఉంటుందని చెప్పారు.

సిసి కెమెరాలకు సహకారం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు బొగ్గవరపు వెంకట రాజారావు తన వంతు సహాయ సహకారాలు అందించిన సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత, ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య ఆయనను అభినందించారు.

108 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ అశోక్ బదిలీ

ప్రజాశక్తి- నందిగామ : ఎన్టీఆర్ జిల్లా నందిగామ డివిజన్ నందిగామ 108 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ అశోక్ శుక్రవారం బదిలీ అయ్యారు. అశోక్ ను జిల్లా ఉద్యోగులందరూ సన్మానించారు. జిల్లాను వదిలి వెళుతున్న క్రమంలో ఉద్యోగులందరూ చాలా బాధపడుతున్నామని, తన సొంత జిల్లా తిరుపతి కావడం వలన కుటుంబానికి దూరంగా ఉండటం మంచిది కాదు కనుక అశోక్ ను సంతోషంగా బదిలీ చేశామని 108 హెచ్‌ఆర్ బ్రహ్మం తెలిపారు.

విద్యుత్ భారాలు రద్దు చేయాలని సిపిఎం నిరసనలు

మోపిదేవిలో...

గన్నవరంలో...

గుడివాడలో...


చల్లపల్లిలో...

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : విద్యుత్తు ఇందనపు, ట్రూ అప్ చార్జీలు, అదనపు సర్ చార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేసే భారాలను వెంటనే రద్దు చేయాలని సిపిఎం కృష్ణా జిల్లా కార్యదర్శి వై నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విద్యుత్ పేరుతో ప్రజలపై వేస్తున్న అదనపు బారాలని వెంటనే రద్దు చేయాలని, "మా ఇంటికి స్మార్ట్ మీటర్ వద్దు"పెంచిన కరెంటు చార్జీలు రద్దు చేయాలి అని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం రాజుపేట చింతచెట్టు సెంటర్ వద్ద సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.నరసింహారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దాదాపు ఈ 9 నెలల కాలంలో 15 వేల కోట్ల రూపాయలు బారాలు వేసిందన్నారు.ఈ భారాలను వెంటనే రద్దు చేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దుచేసి, స్మార్ట్ మీటర్ల బిగింపును రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బురా సుబ్రహ్మణ్యం, సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, ఎస్ ధనుంజయరావు, పార్టీనగర కమిటీ సభ్యులుటి.చంద్రపాల్, సిహెచ్ జయరావు, ఎండి యునాస్, పెటేటి రాజు, తమ్ము చాందిని దుర్గ, మహిళా సంఘం పట్టణ అధ్యక్షులు సిహెచ్. విజయలక్ష్మి, కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ బెనర్జీ, ఎన్ పి ఆర్ డి జిల్లా నాయకులు ఎన్ఎస్ నారాయణ, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** స్థానిక విద్యుత్తు కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో మండలకార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ ఖరీముల్లా, బళ్లా వెంకటేశ్వరరావు, బండారు కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు వసంతరావు,సీనియర్ రామచంద్రరావు, యద్దనపూడి సుబ్రహ్మణం పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్ డిఈ పులి నాగమల్లేశ్వ రరావుకు సమర్పించారు. **ప్రజాశక్తి మొవ్వ :** మండలంలోని కోసూరు సబ్ స్టేషన్ వద్ద జరిగిన నిరసనలో మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు, సీనియర్ సభ్యులు బత్తిన రామచంద్రరావు, మురహరి రెడ్డి, కొడాలి కరుణాకరరావు, బొల్లా సుబ్రహ్మణ్యం, సిఐటియు నాయకులు కొడాలి శ్రీనివాసరావు, కాకి రాజశేఖర్, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం సబ్ స్టేషన్, ముస్తాబాద్ సబ్ స్టేషన్ దగ్గర ధర్నాలు జరిగాయి. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లం వెంకటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, మండల కమిటీ సభ్యులు బెజవాడ తాతబ్బాయి కైలే ఏసుదాసు, రాంబాబు, ఎస్. సాంబశివరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఉయ్యూరు :** ప్రజలపై విద్యుత్ చార్జీల బారాలను ఆపాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి రాజేష్ అన్నారు. శనివారం ఉయ్యూరు ప్రధాన కూడలిలో విద్యుత్తు ట్రూ అప్ చార్జీలు వెంటనే తగ్గించాలి అని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎంపట్టణ కమిటీ సభ్యులు పడాల లక్ష్మణరావు నెమ్మది గోపాల్ డి అజయ్ కుమార్ టాక్సీ స్టాండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అబ్దుల్ జబ్బర్, మున్నా, కరీం, షరీఫ్, సోమేశ్వరం,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** తాడిగడప మున్సిపాలిటీ యలమలకుదురు కరెంట్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల భారాలను తగ్గించాలని నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమం పెనమలూరు మండల సిపిఎంకార్యదర్శి కాశీం,పెనమలూరు మండలం సిపిఎం నాయకులు ఉప్పాడ త్రిమూర్తులు, యనమలకుదురు 1 శాఖ పార్టీ కార్యదర్శి ఇబ్రహీం, యలమలకుదురు 2 శాఖకార్యదర్శి పీత మాధవ, మేక సత్యం పెనమలూరు మండలం సిపిఎం నాయకులు మేక సత్యం పాల్గొన్నారు. **ప్రజాశక్తి మోపిదేవి (మచిలీపట్నం) :** మోపిదేవి సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. సిపిఎం మోపిదేవి మండల కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు బెజవాడ నాగేశ్వరరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు దోనె సహదేవుడు, కర్ర వెంకటేశ్వరావు, బండి నిర్మల, పులివర్తి నాగమల్లేశ్వరరావు కొమ్ము జయరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** ట్రూ ఆఫ్ ఛార్జీల పేరుతో ప్రజల పై భారాలు సరికాదని సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక ఏలూరు రోడ్డులోని విద్యుత్ కార్యాలయం వద్ద సిపియం అధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్.సి.పి రెడ్డి, సభ్యులు పి. రజిని, లంకా సురేంద్ర, యేస్సయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం పాల్గొన్నారు.

మొవ్వలో...

ఉయ్యూరులో...

యనమలకుదురులో...

ఎంబిఎ, ఎంసిఎ
సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబందించి పి. జి/ ఎంబిఎ, ఎంసీఏ మొదటి, మూడవ సెమిస్టర్ ఫలితాలను శుక్రవారం విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.పి. వీర బ్రహ్మచారి తెలియజేశారు. ఉత్తీర్ణతా శాతం పి. జి,ఎంబిఎ , ఎంసీఏ మొదటి సెమిస్టర్ 76.33, మూడవ సెమిస్టర్ 82.12 శాతం అని బ్రహ్మచారి తెలియజేశారు.పునఃమూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకొనేవారు ఏప్రిల్ 15 వరకు వెబ్సైట్ లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకొనవచ్చని తెలిపారు. పునః మూల్యాంకన పూర్తి వివరాలను వెబ్సైట్ లో www.kru.ac.in పొందుపరచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ రెక్టార్ ఆచార్య ఎం వి బసవేశ్వర రావు, మరియు పరీక్ష సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ అవార్డుకు రవి ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక స్రవంతి హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు బాపట్ల రవి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డ్ పురస్కారానికి ఎంపిక అయ్యారు. గుంటూరు సదరన్ ప్రైవేట్ లెక్చరర్ టీచర్స్ ఆర్గనైజేషన్ వారు భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సర అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు ఎంపిక చేస్తారు. అందులో భాగంగా రవిని ఎంపిక చేశారు. ఈ పురస్కారం వచ్చే నెల 13వ తేదీన ఆదివారం గుంటూరు లో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ప్రతిభ అవార్డు పురస్కారంతో వారు సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ డా.బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డు ఎంపికైనందుకు స్రవంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకష్ణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు బాపట్ల రవి మాస్టర్ కి అభినందనలు తెలిపారు.

గుడ్లవల్లేరు ఎఎంసి చైర్మన్గా రవికుమార్



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్గా పొట్లూరి రవికుమార్ ఎన్నికయ్యారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన రవికుమార్ తెలుగుదేశం పార్టీలో దీర్ఘకాలంగా పనిచేశారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.గుడ్లవల్లేరు పిఎసిఎస్ అధ్యక్షులుగా కూడా పని చేశారు. ఆయన గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, పోలవరం వెంకట్రావు, కొడాలి రామరాజు, జంగం మోహనరావు అభినందనలు తెలిపారు.

సిసి కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి-చల్లపల్లి : గ్రామాన్ని బహిరంగ మలవిసర్జన, మద్యపాన నిషేధిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ లక్ష్మీపురం - చింతలమడ రోడ్డు మీద మలవిసర్జనచేయ రాదని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. మద్యపాన గ్రామ రహితంగా తీర్చిదిద్దాలని గ్రామస్తులను కోరారు. లక్ష్మీపురం చింతలమడ రహదారి పక్కన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రహదారి ప్రక్కన మలవిసర్జన చేసిన మద్యపానం సేవించిన బాధ్యతలపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. చింతల మండల లక్ష్మీపురం రోడ్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ఎస్ఆర్జిఇసిలో మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ, గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మచిలీపట్నం రెడ్ క్రాస్ సోసిటీ మెగా రక్త దాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ ప్రారంభించారు. రక్తదానం చేయడానికి 500 మంది విద్యార్థినీ విద్యార్థులు ముందుకు రాగా, రెడ్ క్రాస్ సొసైటీ వారు 350 మంది నుండి రక్తాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల అడ్వయిజర్ టు మేనేజ్ మెంట్ డాక్టర్ పొట్లూరి రవీంద్ర బాబు రక్తదానం చేశారు. కళాశాల కంసల్టెంట్ డాక్టర్ ఉప్పలపాటి వేణుగోపాల రావు కార్యక్రమం పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి. కోదండ రామారావు, డాక్టర్ ఎం. ఆర్. సి. హెచ్. శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి. రవీంద్రబాబు, డైరెక్టర్ (పి.జి.ఈ.ఆర్.డి) డా.జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ డా.వి.నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ఘంటసాల ఎఎంసి చైర్మన్గా కనకదుర్గ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) చైర్మన్ గా చల్లపల్లికి చెందిన జనసేన నేత తోట కనకదుర్గ నియమితులయ్యారు. అవనిగడ్డ నియోజకవర్గంలో అవనిగడ్డ, ఘంటసాల మార్కెట్ కమిటీలుండగా, అవనిగడ్డ టీడీపీకి, ఘంటసాల జనసేనకు కేటాయించేందుకు నిర్ణయించారు. దీంతో ఓసీ మహిళను మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించారు. జనసేన చల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పనిచేసే తోట కనకదుర్గకు చైర్మన్ పదవి వరించింది. ప్రస్తుతం కనకదుర్గ చల్లపల్లి ప్రభుత్వాసుపత్రి అభివద్ధి కమిటీ డైరెక్టర్ గా ఉన్నారు. ఎంపీటీసీ సభ్యులు సిద్ధినేని కుమార్ రాజా, సర్పంచ్ అంకం మారుతీ రావు, మండల అధ్యక్షులు కోన రాజశేఖర్, మండల నాయకులు సుగ్గన పవన్ కుమార్, యార్ల శ్రీకాంత్ తదితరులు అభినందనలు తెలిపారు.

కట్టలేరుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలి

ధర్నాలో సిపిఎం నేతల డిమాండ్

ఆందోళన చేస్తున్న నాయకులు, స్థానికులు (ఇన్‌సెర్ట్‌లో) ఆరేళ్లుగా పాడై ఉన్న వంతెన

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గువ్వల సీతారామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కట్టలేరు ధ్వంసమైన బ్రిడ్జి స్థానంలో హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీతారామిరెడ్డి మాట్లాడుతూ గత ఆరేళ్ల నాడు శిథిలావస్థకు చేరిన వంతెన, అధిక వర్షాలకు ధ్వంసం కాగా, దీని నిర్మాణంపై ప్రభుత్వాలు ముందుకు రాకపోవడాన్ని తప్పు పట్టారు. సిపిఎం ఆధ్వర్యంలో అనేకమార్లు పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు స్వయాన కనుమూరు నుండి పలు గ్రామాల పాదయాత్ర చేసి, నిరసన తెలిపిన విషయాన్ని వివరించారు. కృష్ణా-గుంటూరు జిల్లాల పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు పలుమార్లు శాసనమండలిలో బ్రిడ్జి నిర్మించాలంటూ ప్రస్తావించినా, ప్రభుత్వానికి దున్నపోతుపై వర్షం కురిసినట్లుందని విమర్శించారు. వంతెన లేకపోవడంతో ఆంధ్ర-తెలంగాణకు చెందిన 20 గ్రామాల ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారన్నారు. విద్యార్థులు, రైతులు, వ్యాపారస్తులు, ఒకరేంటి యావత్తు మానవాళి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఒక సందర్భంలో మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి 26 కోట్లు ప్రకటించి, పట్టించుకోలేదన్నారు. వంతెన కూలిన (2018) నేపథ్యంలో అధికార పార్టీ నాయకులు బ్రిడ్జి నిర్మించేది మేమే అంటూ, ఊక దంపుడు ప్రసంగాలు చేశారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, వెంటనే నిధులు మంజూరు చేయాలని సీతారామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.కొండూరు మండల కార్యదర్శి పి.ఆనందరావు, రైతు నాయకులు అమ్మిరెడ్డి, ఖమ్మం జిల్లా నాయకులు కోటేశ్వరరావు, వీరయ్య, స్థానిక సీనియర్ నాయకులు చెరుకు వీరారెడ్డి, మీసాల గోపాలకృష్ణ, తదితరులు ప్రసంగించిన వారిలో ఉన్నారు. బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరుతూ, దీక్ష సమయంలో 500 మంది సంతకాలు చేశారు. వినతి పత్రాన్ని స్థానిక రెవెన్యూ అధికారి వడ్డేశ్వరపు రాజకుమారికి అందజేశారు. స్థానిక మండల కార్యదర్శి మద్ది రెడ్డి వెంకట రెడ్డి, గుంటుపల్లి వీరభద్రం, మల్లవరపు కుటుంబరావు, తెల్లూరి శాంత కుమారి, బండి వీరబాబు, జానపాటి వెంకటేశ్వరరావు, గద్దల ఆదాం, పాల్గొన్నారు.

మైలవరం బార్ అధ్యక్షునిగా రావూరి

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా రావూరి రమేష్ బాబు, గుణగంటి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మైలవరం బార్ అసోసియేషన్ సమావేశం మాజీ అధ్యక్షులు ఎడి ప్రసాద్ అధ్యక్షతన మైలవరం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులుగా ఎం.శరత్‌బాబు, సహాయ కార్యదర్శిగా ఎం.తనూజ్ కుమార్, కోశాధికారిగా పత్తిపాటి రాము, లైబ్రరీ కార్యదర్శిగా పత్తిపాటి రవి కిషోర్, మహిళా కార్యదర్శిగా పావులూరి పద్మశ్రీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ క్రమశిక్షణ కమిటీ, మానవ హక్కుల కమిటీ, బిల్డింగ్ అభివృద్ధి కమిటీ, ప్రెస్‌మీడియా కమిటీల కన్వీనర్, కో కన్వీనర్‌ను ఎన్నుకున్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎడి ప్రసాద్, వీటి కిషోర్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మీడియా కమిటీ కన్వీనర్ బుద్ధవరపు వెంకటరావు,న్యాయవాదులు పాల్గొన్నారు.

తిరువూరు బార్ అధ్యక్షునిగా వెంకట రెడ్డి ఎన్నిక

ప్రజాశక్తి - తిరువూరు : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఐలు నాయకులు చింతల వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. సుదీర్ఘ కాలం నుండి ఆయన ఐలు నాయకునిగా ఉన్నారు. న్యాయవాదుల, ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తున్న వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రమేష్, వెంకటరెడ్డి ఎన్నిక పట్ల ఐలు హర్షం

మైలవరం బార్ అధ్యక్షునిగా రావూరి రమేష్, తిరువూరు బార్ అధ్యక్షునిగా చింతల వెంకటరెడ్డి ఎన్నికకావడం పట్ల ఐలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంపర శ్రీనివాస రావు, వేము కోటేశ్వరరావు, వేపాటి రాజారత్నం, ఆవుల వెంకటరావు, ఆలూరి సుధాకర్ రావు, వడ్డమూడి రామకష్ణ, సివి సుబ్రహ్మణ్యేశ్వర రావు, బొమ్మసాని రవి, శ్యాంబాబు, కోటబాబు, క్రాంతి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. వారి ఎన్నిక న్యాయవాద ఉద్యమాలకు బలాన్నిస్తుందని వారు పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వాసవ్య మహిళా మండలి - ప్రముఖ బాలీవుడ్ నటి దీపిక పదుకొనే స్థాపించిన లీవ్ లవ్ ఫౌండేషన్, హెచ్‌ఐఎల్ లిమిటెడ్ సికె బిర్లా గ్రూప్ వారి సహకారంతో గత 11 నెలలుగా కమ్యూనిటీ మానసిక ఆరోగ్య కార్యక్రమం ఇబ్రహీంపట్నం మండలంలో జరుగుతుంది. ప్రాజెక్టు కార్యక్రమాల్లో భాగంగా కేతనకొండ కొటికలపూడి, కాచవరం, దాములూరు, చిలుకూరు, మూలపాడు, జూపూడి గ్రామాలలో ఉన్న ప్రాజెక్టు బెనిఫిషరీల మానసిక సమస్యలకు కేతన కొండ కాచవరం కొటికలపూడి గ్రామాల్లో మొబైల్ క్యాంపు నిమ్రా హాస్పిటల్ వైద్య బృందం నిర్వహించారు. నిమ్రా హాస్పిటల్ సైకియాట్రిస్టు డాక్టర్ గార్లపాటి కామాక్షి స్క్రీనింగ్ చేసి మందులు అందించారు. వాసవ్య మహిళా మండలి వైస్ ప్రెసిడెంట్ సైకాలజిస్ట్ కౌన్సిలర్ కె.విజయ కౌన్సిలింగ్ సేవలందించారు. ఉచిత వైద్య శిబిరంలో జనరల్ డాక్టర్, జనరల్ సర్జన్, ఆర్థో డాక్టర్ పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులకు మానసిక ఆరోగ్యం మీద అవగాహన కల్పించేందుకు మెంటల్ హెల్త్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేతనకొండ, కొటికలపూడి, కాచవరం గ్రామ పెద్దలు, ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది, నిమ్రా హాస్పిటల్ డాక్టర్లు, వాసవ్య మహిళా మండలి సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్పత్తుల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జన శిక్షణ సంస్థాన్ విజయవాడ వారిచే రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వివిధ రకాల హౌస్ హోల్డ్ ప్రొడక్ట్ తయారీలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జనశిక్షణా సంస్థాన్ సంస్థ ఇన్‌స్ట్రక్టర్ జి.రమేష్, రసాయన శాస్త్ర విద్యార్థులకు సర్ఫ్ లిక్విడ్, విమ్ లిక్విడ్, ఫినాయిల్, డిటర్జెంట్ లిక్విడ్, రిటర్జెంట్ పౌడర్, క్యాండిల్స్ తయారీలో శిక్షణ ఇచ్చారు.

సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ధర్నా

తిరువూరులో కమిషనర్ లోవరాజుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలో పరిష్కారానికి నోచుకోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు ఎస్.నాగేశ్వరరెడ్డి మాట్లాడారు. తిరువూరులో అసంపూర్తిగా నిర్మించిన టిట్కో ఇళ్లను తక్షణమే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలను ఇచ్చి ప్రభుత్వమే ఇళ్లను నిర్మించి ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, చింతలకాలనీ, సుందరయ్య కాలనీ భగత్‌సింగ్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, తదితర ప్రదేశాల్లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, కృష్ణా జలాలను తిరువూరు పట్టణ ప్రజలకు ప్రతిరోజు అందించాలని, కోతులు, కుక్కల ఆవుల సమస్యను పరిష్కరించాలని వారు పేర్కొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ లోవరాజుకు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గుళ్ళపల్లి వెంకటరత్నం, ఎస్ వి భద్రం, పట్టణ కమిటీ సభ్యులు బలగాని వెంకటేశ్వరరావు, ఆకుల రవి, మరకాల రాము, మెటూరి చింతయ్య, షేక్ నాగుల్ మీరా, చెరుకు సత్యనారాయణ, కూరపా టి.వెంకటరత్నం, మరకాల ఇశ్రాయేలు, మాచిబోయిన నరసింహారావు, పాకాల రామకృష్ణ, మరకాల ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట : ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక మాటతో ప్రజలను మోసపుచ్చుతుందని అందులో ప్రధానంగా కరెంటు ఛార్జీలు గత ఐదేళ్ల ప్రభుత్వం లో 32 వేల కోట్ల రూపాయలు విద్యుత్ భారాలను జనం నెత్తిన మోపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విస్సన్నపేట పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం మండల కమిటీ సభ్యులు పులిబళ్ళ ఏడుకొండలు, గద్దల రామకృష్ణ, ఆడిమల్లి కిషోర్ శ్రీనివాసరావు, రవితేజ, పెద్దోడు, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు మర్రిబోయిన అప్పారావు, గంజిని బోయిన రాము, మురళి, భాష, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో ఆందోళన చేస్తున్న నాయకులు, మండల ప్రజలు

తిరువూరులో లైలతుల్ ఖదర్

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నియోజకవర్గంలో ముస్లిం సోదరులు లైలతుల్ ఖదర్ (ప్రత్యేక నమాజ్, జాగారం)లో పాల్గొన్నారు. జామియా మస్జీద్, బిలాల్ మస్జిద్, కౌసర్ మస్జీద్, మస్జీద్ ఏ-అన్సర్, మస్జీద్- ఏ-అబూబకర్‌లలో నార్త్ రాష్ట్రాల నుండి వచ్చిన ఇస్లాం మత గురువులు రంజాన్ నెల ప్రారంభం నుండి స్థానిక మస్జిద్‌లలో ఖురాన్ పఠనం చేశారు. గంపలగూడెం మండలం ఊటుకూరు, మండలాల్లో ఆయా మస్జిద్‌లలో ప్రత్యేక నమాజ్‌లలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై అవగాహన

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025-26పై మండలంలోని వ్యవసాయ శాఖ సిబ్బంది, మండల సమాఖ్య సిబ్బంది, ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ ప్రకృతి వ్యవసాయం సిబ్బందికి రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలో మండల సమాఖ్య కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎన్‌ఎంటిడిఎంఎఫ్ విజయ కుమారి మాట్లాడారు. ప్రజా భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా భూమి ఉన్న ప్రతి రైతు కూడా 30 రకాల విత్తనాలు (నవధాన్యాలు) విత్తనాలు భూమిలో వేసుకొని భూమిని సారవంతం చేసుకోవాలని, రసాయనాలు, పరుగు మందులు, కలుపు మందులు వాడకుండా పూర్తిగా ప్రకృతి పరంగా పంటను పండించుకోవాలని ఖర్చు తగ్గించుకోవాలని దిగుబడి పెంచుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి జి.రాజ్యలక్ష్మి, ఎపిఎం ఎ.జమలయ్య, మాస్టర్ ట్రైనర్ సి.హెచ్.రాణి మాట్లాడుతూ సప్త సూత్రాల గురించి వివరించారు. ఎన్‌ఎఫ్ఎ డి.రవి కుమార్, యూనిట్ ఇన్చార్జ్ జి.శ్రీనివాసరావు మాట్లాడారు. ఏరియా కో-ఆర్డినేటర్ రాజశ్రీ మాట్లాడారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నవోదయలో సీటు సాధించిన దారెల్లి దీపాలిని ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శుక్రవారం అభినందించారు. వత్సవాయి మండలం పోచవరానికి చెందిన దారెల్లి దీపాలి పట్టణంలో ప్రగతి నవోదయ కోచింగ్ సెంటర్లో కొండ్రు మనోజ్ వద్ద కోచింగ్ తీసుకుంది. కృష్ణా జిల్లా వేలేరు గ్రామంలో గల జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించిన సందర్భంగా ఎంఎల్ఎ ఆయన నివాసంలో బాలికను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నవోదయ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ కొండ్రు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మైలవరం : 2025-26 సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతి నవోదయ ఎంట్రన్స్‌కు సంబంధించి స్థానిక వివేకానంద విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సీట్ సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్లు శ్రీనివాసరావు, రాజారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న కె.భాను ఫణీంద్ర, ఎం.ఏంజెలిల సీటు సాధించారన్నారు. వీరిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

కూలింగ్ కెనాల్‌లో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని విటిపిఎస్ కూలింగ్ కెనాల్ స్టేజ్ 2 గేట్ వద్ద శుక్రవారం ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతని ఆచూకీ తెలిసినవారు ఇబ్రహీంపట్నం పోలీస్ వారికి తెలియచే యాలని కోరారు. ఎత్తు: సుమారు 5' 5" అడుగులు వయసు: సుమారు 30 ఏళ్ళు, నలుపు, దుస్తులు, నలుపు రంగు గల చొక్కా పై తెలుపు రంగు గల పూల డిజైన్ కలిగిన ఫుల్ హ్యాండ్ చొక్కా, షార్ట్ వేసు కున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఆఫీసర్ (9440627084), గుంటుపల్లి ఎస్ఐ (9059121109), ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ (08662882333) సంప్రదించాలని తెలిపారు.

బకాయిలు చెల్లించకుంటే సేవలు నిలిపివేత

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఎన్. టి. ఆర్. వైద్య సేవలు అందిస్తున్న నెట్ వర్క్ ఆసుపత్రులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించాలని ఆంధ్ర ప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో అందచేశారు. అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ వై.రమేష్ బాబు, డాక్టర్ శరత్ బాబు, డాక్టర్ యు.వెంకట రమణ పలువురు సభ్యులు అసోసియేషన్ ప్రతినిధులను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్. టి. ఆర్. వైద్య సేవ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నెట్వర్క్ ఆసుపత్రులకు 3500 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాలని అన్నారు. బకాయిలు పెద్ద సంఖ్యలో ఉండటంతో నెట్ వర్క్ ఆసుపత్రులను నిర్వహించడం భారంగా ఉందని అన్నారు. ఇప్పటికే మంత్రులు, ఆయా శాఖల అధికారులకు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం బకాయిలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కనక రఘురాం ప్రసాదును సత్కరిస్తున్న బడే గౌతం

అవనిగడ్డ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం సబ్ కోర్ట్ లోని బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా కొండవీటి ఈశ్వరరావు వ్యవహరించగా నూతన అధ్యక్షుడిగా సనక రఘురాం ప్రసాద్, ఉపాధ్యక్షులుగా చెన్ను నాగమల్లేశ్వరరావును అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించగా ప్రధాన కార్యదర్శిగా రాయపూడి వేణుగోపాలరావును తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు మరి కొంతమందిని ఆఫీస్ బేరర్స్ గా సభ్యులుగా ఎన్నుకున్నారు. వీరికి ఈశ్వరరావు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తనను తిరిగి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు రాయపూడి వేణుగోపాలరావు న్యాయవాదులకు, అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులందరికి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి బడే గౌతమ్ అభినందనలు తెలిపారు.

మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవా లని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని వారి ఛాంబర్ లో జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ రావుతో కలిసి జిల్లా స్థాయి నార్కోటిక్ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి సమాజం నేటి యువతపై ఆధారపడి ఉందని, అటువంటి యువత మత్తు పదార్థాలు వంటి చెడు అలవాట్లకు బానిసై జీవితాన్ని అర్థాంతరంగా ముగించు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల విక్రయంపై గట్టి నిఘా ఉంచి దానిని నివారించేందుకు కషి చేయాలన్నారు. సాధారణ మందుల అంగళ్లలో మత్తుపదార్థాల విక్రయం జరగకుండా డ్రగ్ ఇన్స్పెక్టర్లు ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేయాలన్నారు. విద్యార్థుల నడవడిక పైన కూడా ప్రత్యేక దష్టి సారించి గమనించాలన్నారు. ఆటోమొబైల్ దుకాణాలు, సైకిల్ షాపులలో మత్తును కలిగించే పంచరు వేసే సొల్యూషన్ వంటి ట్యూబ్లను పిల్లలకు విక్రయించకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డీఎస్పీ సిహెచ్ రాజా, జిల్లా విద్యాశాఖాధికారి పివిజె రామారావు , డీఎంహెచ్వో డాక్టర్ శర్మిష్టా పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు .

30న స్వర్ణభారత్ ట్రస్ట్‌కు సిఎం రాక

- ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణ భారత్ ట్రస్ట్‌కు విచ్చేయుచున్న సందర్భంగా భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. స్వర్ణ భారత్ ట్రస్ట్ ప్రాంగణంలో గల వివేకానంద విగ్రహం, విజ్ఞాన వికాస కేంద్రం, గ్రాఫిక్ డిజైన్ మల్టీమీడియా ల్యాబ్ , డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు పార్మా మ్యానుఫ్యాక్చరింగ్ స్కిల్ సెంటర్ భవన ప్రాంగణంలో ఉన్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహం, అనంతరం అక్కడి ప్లంబింగ్ శానిటరీ ల్యాబ్, సోలార్ ఎనర్జీ ట్రైనింగ్ సెంటర్, రెండవ అంతస్తులో ని ఫార్మాసూటికల్ స్కిల్ సెంటర్ లను పరిశీలించారు. తదనంతరం ప్రజా మందిరం ఆడిటోరియంలో వేదిక, సీటింగ్, మైక్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రజా మందిరంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ముఖ్య మంత్రి పర్యటన అంతా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పద్ధతి ప్రకారం పక్కాగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఆర్ గంగాధరరావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, అదనపు ఎస్పీ సత్యనారాయణ, ఎస్ హెచ్ జి అదనపు ఎస్పీ శ్రీనివాస్, గుడివాడ ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, గన్నవరం డి ఎస్పీ చలసాని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

హోమియోపతి కళాశాలకు పూర్వ వైభవం : ఎంఎల్ఏ

విద్యార్థి సంఘాల నాయకులతో ఎమ్మెల్యే వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : దేశంలోనే విశిష్టత కలిగిన డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియో కళాశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అన్ని విధాలుగా కషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం ఏలూరు రోడ్డులోని డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియో కళాశాలలోని సమస్యలను విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మెల్యే రాము దష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూకళాశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అన్న భయంతో తరగతులకు హాజరు కావలసి వస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.తమకు కనీస సౌకర్యాలు లేవని అంతేకాకుండా రోగులకు మౌలిక వసతులు కూడా కల్పించే పరిస్థితి లేకపోవడంతో దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్సలు చేయించుకునేందుకు ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందిగా మారిందని, నూతన భవన నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నూతన భవన నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభం అయ్యేలా కషి చేస్తానన్నారు. హోమియోపతి కళాశాల విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రభుత్వ సహకారంతో విస్తృత అభివృద్ధి సాధిస్తున్నట్లు మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం చల్లపల్లి మండలం మంగళాపురంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం పురస్కరించుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నియోజకవర్గానికి మంజూరైన నిధుల నుంచి మంగళాపురం గ్రామానికి రూ.50 లక్షలు ఎంఎల్ఏ బుద్ధప్రసాద్ కేటాయించినట్లు తెలిపారు. తద్వారా గ్రామంలో నూతనంగా తొమ్మిది సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి తమ ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ.9.70 లక్షలు కేటాయించగా, తద్వారా రెండు సీసీ రోడ్లు నిర్మించా మన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్ర వెంకటేశ్వ రరావు, పంచాయతీ ఇంచార్జి ఈఓ వీవీ మాధవేంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 36 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించగా అందులో 36 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఏపీ ఎస్ ఎస్ డి సి ఇంచార్జ్ ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజనాల అంకారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్ రామ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఇకనుంచి క్రమం తప్పకుండా జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 62 మంది పాల్గొనగా అందులో 36 మందిని వివిధ కంపెనీల ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో నైపుణ్య అభివద్ధి సంస్థ జిల్లా కోఆర్డినేటర్ జి పద్మజ, ఆర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బోరుపంపుకు మరమ్మతులు

ప్రజాశక్తి-మొవ్వ : రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మార్చి 14 తేదీన మొవ్వ మండలం వేములమడ గ్రామంలో ఎస్టి కాలనీలో నాయకులు పర్యటిం చారు. ఈ సందర్భంగా బోరు పంపు చెడి పోయిందని స్థానికులు నేతలకు తెలిపారు. ఈ సమస్యను సిపిఎం నేతలు తహసీల్దార్, గ్రామ సర్పంచ్ దష్టికి తీసుకెళ్లగా .వారు బోరు పంపు ద్వారా తాగునీరు వచ్చేలా కషిచేశారు. ఈ మేరకు స్థానికులు సిపిఎం నాయకులకు, అధికారులకు ధన్యవాదాలుతు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న మిగతా సమస్యలను కూడా పరిష్కరించాలని నాయకులు కోరారు.

ఏపీపీటీడీ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-ఉయ్యూరు : 1/2019 సర్కులర్ అమలుచేసి సుదీర్ఘకాలంగా అపరిష్కతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీపీటీడీ (ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్) నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయకులు, ఉద్యోగులు శుక్రవారం ఉయ్యూరు ఆర్టీసీ డిపో గేటు మీటింగ్ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిపో నాయకుడు పీఎం కష్ణ మాట్లాడు తూ సర్కులర్ అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తూ ఉద్యోగ సమస్యలు పరిష్కరించకుండా తాత్సారం చేస్తుందన్నారు. అసోసియేషన్ నాయ కులు ఆవుల శ్రీనివాసరావు, రాంబాబు, రజనీకాంత్, పిచ్చయ్య, ఆరుణోదయ, శాంతి, శి వప్రసాద్, షఫీ, బీఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రాలు అందజేత

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ ఎ.పీ. ఎస్డీఓ. హెూమ్ లో శుక్రవారం జరిగిన జాబ్ మేళాలో మొత్తం 36 మంది అభ్యర్థులు పాల్గొనగా అందులో కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ 21 మందిని షార్ట్ లిస్టు చేసినట్లు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎం. రమేష్ బాబు తెలిపారు. ఉద్యోగాలు పొందిన మహిళ అభ్యర్థినులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఎంపిక కాబడినవారికి ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి, శ్రీ ఎస్. శ్రీనివాసరావు, నందిగామ కో - ఆర్డినేటర్ శ్రీ చరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రుణాల కోసం 1030 మంది దరఖాస్తు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వం బీసీ కాపు కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు సబ్సిడీ రుణాలకు అవనిగడ్డ మండలంలో 1030 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీవో ఎం మరియాదేవి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డ మండలానికి 104 యూనిట్లు మంజూరు కాగా 50 శాతం సబ్సిడీపై ఒక్కొక్క యూనిట్కు రూ లక్ష రూపాయలు చొప్పున మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్య ర్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపీడీవో చెప్పా రు. అర్హత కలిగిన వారిని గుర్తించి ఎంపిక చేస్తామని చెప్పారు.

మరమ్మతులు పరిశీలన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ 4 వ వార్డు లో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కష్ణకుమారి బోరు మరమ్మతు పనులను పరిశీలించారు . కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ మారం అమరయ్య , అన్నవరపు వెంకటేశ్వరరావు పబ్బతి గుప్తా , ఆంజనేయులు , మురళీకష్ణ , రంగారావు సచివాలయ సిబ్బంది అమర్ , తదితరులు పాల్గొన్నారు.

బిఎస్‌పి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడిగా యరగొర్ల ఉదయ్ కిరణ్

ప్రజాశక్తి- నందిగామ : బహుజన్ సమాజ్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గా నందిగామ కు చెందిన యరగొర్ల ఉదయ్ కిరణ్ యాదవ్ ను నియమితులయ్యారు. బహుజన్ సమాజ్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం నందిగామలోని యాదవ బజార్లో ఉన్న పార్టీ కార్యాలయంలోజిల్లా ఇంచార్జి దొండపాటి శామ్యూల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. బహుజన్ సమాజ్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గా నందిగామ కు చెందిన యరగొర్ల ఉదయ్ కిరణ్ యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ పంపగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు, రాష్ట్ర కార్యదర్శులు కొదమల ప్రభుదాసు, గంగవరపు దేవాలతో కలిసి యరగొర్ల ఉదయ్ కిరణ్ యాదవ్ కు అందచేశారు.

నీటి విడుదల పరిశీలన

ప్రజాశక్తి- నందిగామ : ఎన్ఎస్పి జోన్ 2 లో డి వి ఆర్ బ్రాంచ్ కెనాల్ 22 వ కిలో మీటర్ వద్ద నాగార్జున సాగర్ ఎడమ కాలువ నీటి విడుదలను నాగార్జున సాగర్ లాల్ బహదూర్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, డి సి చైర్మన్లు రాటకొండ చంద్రశేఖర్, ఏలూరి గోపాల్ రావులు శుక్రవారం పరిశీలించారు. ఈకార్యక్రమంలో జగ్గయ్యపేట ఈ కిషోర్ జగ్గయ్యపేట, నందిగామ డిఈలు రాంబాబు, సుబ్బారావు, నీటిసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రోబోటిక్స్‌తో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నిత్య నూతనంగా అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజన్స్, ఎల్‌ఒటి టెక్నాలజీలతో రోబోటిక్స్ భవిష్యత్తు మరింత ఉజ్జ్వలంగా మారనుందని స్మార్ట్ హోమ్స్ అండ్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ డైరెక్టర్ ఎస్.ప్రదీప్ కుమార్ అన్నారు. కెబిఎన్ కళాశాల ఫిజిక్స్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం రోబోటిక్స్ అంశంపై రెండు రోజుల వర్క్ షాప్ ప్రారంభమైంది. రోబోట్ల రూపకల్పన, నిర్మాణం, ప్రోగ్రామింగ్, నిర్వహణ అంశాల్లో ప్రాథమిక అవగాహన కలిగించడం, సాంకేతిక నైపుణ్యాలను అభివద్ధి చేయడం, సృజనాత్మకతను పెంపొందించడం ప్రధానాంశాలుగా వర్క్ షాపులో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. రోబోటిక్స్ ద్వారా ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతలపై పట్టు సాధించవచ్చన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ నిత్య నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యాలు పెంపొందింపజేసేందుకు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ నావిగేషన్, పాత్ ప్లానింగ్ సాంకేతికత, ఫుడ్ డెలివరీ రోబోట్, టెక్స్ట్-టు-స్పీచ్ సాంకేతికత తదితర ప్రాయోగిక ప్రాజెక్టుల గురించి రెండు రోజుల కార్యక్రమంలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి ఎం.ఆర్ ఉదయ్ కుమార్ కార్యశాల లక్ష్యాలు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, అధ్యాపకులు ఎ.హెచ్.డి. ప్రకాష్, డాక్టర్ వి.రవికుమార్, బి.శృతి పాల్గొన్నారు.

ఎన్‌టిటిపిఎస్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని కుచ్చు టోపీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విటిపిఎస్ కాంట్రాక్ట్ యూనియన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సంస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తానని పదిమందికి కుచ్చు టోపీ పెట్టి ఐపి పెట్టినట్లు తెలుస్తోంది. కాంట్రాక్టు యూనియన్ నాయకులు ఉద్యోగాలు ఇప్పిస్తానని అమాయకులైన నిరుద్యోగుల దగ్గర ఉద్యోగాలు ఇప్పిస్తామని అక్రమ వసూళ్ళకు పాల్పడినట్లు బాధితులు లబోదిబోమంటున్నారు. అప్పు చేసి మరి లక్షల్లో వారికి దోచి పెట్టామంటూ విలవిలాడుతున్నారు. తక్షణమే ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నిరుద్యోగులు మరొకసారి ఇలాంటి కేటుగాళ్ల ఉచ్చులో పడి బలి అవ్వకుండా చర్యలు తీసుకోవాలని నష్టపోయిన బాధితులు కోరుతున్నారు.

అక్రమ వసూళ్ల కు పాల్పడి కార్మికులను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి - సిఐటియు

విటిపిఎస్ 5వ స్టేజిలో సిఎల్ పోస్టు ఇప్పిస్తామని అక్రమ దందాలకు వసూళ్లకు పాల్పడి నిరుద్యోగ యువతను, కార్మికులను మోసం చేసిన 327 యూనియన్ అధ్యక్షుడు పోతురాజు , కార్యదర్శి రాము ను తక్షణమే విధుల నుంచి తొలగించి ఉద్యోగాల పేరుతో అక్రమంగా వసూలు చేసిన రూ.23 లక్షలను బాధితులకు అందించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విటిపిఎస్ అధికారుల అండతోనే వీరు అక్రమ వసూళ్లకు పాల్పడి ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్నారని సమగ్ర విచారణ జరిపి అధికారులపైన, మోసం చేసిన 327 అధ్యక్ష కార్యదర్శులు పోతురాజు, రాముపై యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. చీటింగ్ కేసు కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. నిరుద్యోగ, కార్మిక అమాయకుల తో ఉద్యోగాల పేరుతో ఆశ చూపి మోసం చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి మోసం పూరిత అక్రమ వసూళ్ల దందా పునరావతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల పక్షాన సిఐటియు పోరాడుతుందని తెలిపారు. విటిపిఎస్ చీఫ్ ఇంజనీర్, విజిలెన్స్ అధికారులు దీనిపైన తక్షణమే స్పందించాలన్నారు.

15 డెడ్‌లైన్

ఇళ్లు, స్థలాలు ఇవ్వకపోతే వాటిని ప్రజలపరం చేస్తాం
30న సిఎం స్పష్టమైన ప్రకటన చేయాలి
సిసిఎం మహాధర్నాలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : ఇళ్లు, ఇళ్ల స్థలాలను ప్రభుత్వం ఇవ్వకపోతే ప్రజలే వాటిని స్వాధీనం చేసుకుంటారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు హెచ్చరించారు. ఇప్పటికే వందలాది ఎకరాల ప్రభుత్వ భూముల్లో పేదలు జెండాలు పాతారని చెప్పారు. వేలాది టిడ్కో, జెఎన్ఎన్‌యుఆర్‌ఎం గృహాలను స్వాధీనం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారను. ఈనెల 30న ఉగాది నాడు పి4పై సిఎం చంద్రబాబు మాట్లాడే సమయంలో వీటిపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధిస్తున్నామని, అప్పటిలోగా స్పందించపోతే వాటిని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, పట్టాలు, రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించాలని, రూ.5 లక్షల చొప్పున గృహ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం విజయవాడ సెంట్రల్, పశ్చిమ, తూర్పు సిటీ కమిటీల ఆధ్వర్యాన నగరంలోని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం మహాధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో బాబూరావు మాట్లాడుతూ పేదలే ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను, సుమారు 10 వేల టిడ్కో, జెఎన్ఎన్‌యుఆర్‌ఎం గృహాలను స్వాధీనం చేసుకుంటారని హెచ్చరించారు. ఇళ్లు లేని వారికి నగరాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలంలో ఇళ్లు నిర్మించి ఇస్తామని, ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తామని స్వయంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో గడిచిన ఏడు సంవత్సరాల నుంచి ఖాళీగా ఉన్న ఆరు వేల టిడ్కో గృహాలను, మరో మూడు వేల జెఎన్ఎన్‌యుఆర్‌ఎం గృహాలను సదరు లబ్ధిదారులకు కేటాయించాలని కోరారు. సింగ్‌నగర్‌లోని 57 ఎకరాల డిస్నీల్యాండ్, 25 ఎకరాల రైల్వేస్థలం, మరో 25 ఎకరాల చెత్త డంపింగ్ స్థలం, భవానీపురం, నూ ఆర్‌ఆర్‌పేట దేవాలయం భూములు, ఆటోనగర్ మార్కెటింగ్ యార్డ్ ఖాళీస్థలం భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించవచ్చునని, కానీ ఈ ప్రభుత్వానికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి చేతులు రావడం లేదని విమర్శించారు. ఇళ్లు, ఇళ్లస్థలాలిస్తామని, ఇళ్ల నిర్మాణానికి రూ. లక్షా 80 వేల నుంచి ఎమౌంట్ పెంచుతామని కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దానం 9 మాసాలయినా నేటికీ ఏ ఒక్క పేద వాడికి ఇల్లు ఇవ్వకుండా మాట తప్పిందని ధ్వజమెత్తారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాద్ మాట్లాడుతూ పేదలకు ఇళ్లు, ఇళ్ళ స్థలాలు సాధించేంత వరకు ఎర్రజెండా...సిపిఎం వారికి అండగా నిలుస్తుందని అన్నారు. నగరంలోని కొండ ప్రాంతాలు, కృష్ణారిటైనింగ్ వాల్ పరిధిలో ఉన్న ఇళ్లకు, కృష్ణలంక భ్రమరాంభపురం, సెంట్రల్‌సిటీ ప్రాంతాల్లోని వేలాది ఇళ్లకు పట్టాలు, రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించాలని కోరారు. కృష్ణలంక రిటైనింగ్ వాల్ వెంబడి ఇళ్లను సిపిఎం ఆధ్వర్యంలో పోరాడి ప్రజలు నిలబెట్టుకున్నారని అన్నారు. అలాగే రిటైనింగ్ వాల్ వెంబడి గృహాల పై కప్పు మార్చుకునేందుకు అవకాశం కల్పించి, రూ. ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ, తూర్పు సిటీ కమిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, పి కృష్ణ, నాయకులు కె దుర్గారావు, జి ఆదిలక్ష్మీ, సూరిబాబు, రత్నమాల, ఝాన్సీ, కోరాడ రమణ, టి చంద్రశేఖర్, బత్తుల చిన్నారావు, టి ప్రవీణ్, ఎం సీతారాములు, వై.సుబ్బారావు, ఎన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల సమస్య పరిష్కారానికి కృషి : కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ధర్నా అనంతరం కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు సిపిఎం నేతలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగరంలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కారానికి కృషి చేస్తామని, జక్కంపూడి టిడ్కో గృహాల అంశంపై ఇప్పటికే సంబంధిత అధికారులతో చర్చించామని తెలిపారు.

విద్యార్థులకు సామాజిక దృక్పథం అవసరం

కురుక్షేత్ర- 2కె25 ఈవెంట్‌లో వక్తలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులు సామాజిక దక్పథంతో ముందుకు సాగాలని తద్వారా సానుకూల పరిసరాలను సృష్టించవచ్చని సాయి టెక్ కార్ప్, యుఎస్ఎ ప్రెసిడెంట్ రావూరి సుబ్బారావు (దత్త) అన్నారు. పిబి సిద్ధార్థ కళాశాలలోని ఎంబిఎ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించిన కురుక్షేత్ర - 2కె25 ప్రారంభోత్సవంలో రావూరి సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆయన మాట్లాడుతూ యువత సామాజిక వ్యవస్థాపకతతో ముందంజ వేయడం ద్వారా సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ మాట్లాడుతూ.. పరిశ్రమల్లో వచ్చే మార్పులకు అనుగుణంగా బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు తమ విజ్ఞాన నైపుణ్యాన్ని నవీకరించుకోవాలని హితవు పలికారు. కళాశాల డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి.జంపాల మాట్లాడుతూ, పోటీల్లోని వివిధ అంశాల ప్రాముఖ్యాన్ని వివరించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై బిజినెస్ క్విజ్, స్టాక్ మార్కెట్ గేమ్, యంగ్ మేనేజర్, మార్కెట్ మేకర్స్, హెచ్‌ఆర్ ఈవెంట్, న్యూ ఐడియా కాంటెస్ట్, డ్యాన్స్, ట్రెజర్ హంట్, మిస్టర్ అండ్ మిస్ కురుక్షేత్ర వంటి అంశాల్లో పోటీ పడ్డారు. మిస్టర్ అండ్ మిస్ కురుక్షేత్రలో విద్యార్థులు రెట్టించిన ఉత్సాహంతో పాల్గొని ర్యాంప్ వాక్ చేసి వీక్షకులను ఆకట్టుకున్నారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కురుక్షేత్ర 2కె25 ఈవెంట్ సమన్వయకర్త డాక్టర్ ఎండీఎస్ రహమాన్, అధ్యాపకులు డాక్టర్ ఎస్.బి.రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు, ఎ.ఎస్.ఎన్.లక్ష్మీ, డాక్టర్ కె.అరుణ్‌కుమార్, విద్యార్థులు తేజేశ్వరరావు, కళ్యాణ్, భాను, పూజిత, లిఖిత, భాగ్య, తేజశ్విని, భువనచంద్ర, శ్రీకర్, బిందు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రావూరి సుబ్బారావు, తదితరులు

30, 31 తేదీల్లో ఉగాది - సమభావన సాంస్కృతిక ఉత్సవాలు

విజయవాడ : ఈనెల 30, 31వ తేదీల్లో ఉగాది-సమభావన సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు సంబంధించిన పోస్టర్‌ను గుండు నారాయణ, పి.ఐజాక్ న్యూటన్, పరుచూరి అజయ్, అరసవల్లి సంధ్య, లెనిన్, కొప్పుల అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుండు నారాయణ మాట్లాడుతూ మార్చి 30న ఉగాది సమ్మేళనం బాలోత్సవ భవన్ 2వ అంతస్తులో, ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. దీనికి ముఖ్య అతిథిగా డాక్టర్ కోయి కోటేశ్వరరావు (జాషువా పురస్కార గ్రహీత) ప్రారంభిస్తారు. కవి సమ్మేళనం, కవితా పఠనం కార్యక్రమాలు, పాటల పోటీ (దేశభక్తి, సినీ, అభ్యుదయ గీతాల పోటీలు) వయస్సు 16 సంవత్సరాల నుండి ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. ఈ కార్యక్రమం ఎం.బి. విజ్ఞాన కేంద్రం 3వ అంతస్థు ఉదయం 10 గంటల నుండి జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ సినీ సంగీత దర్శకులు శ్రీ ప్రేమ్‌జీ ప్రారంభిస్తారన్నారు. ఎంట్రీ ఫీజు : రూ.100 లు అని, మొదటి, రెండో, మూడో బహుమతు లుంటాయని తెలిపారు. ఏకపాత్ర పోటీలు (చారిత్రాత్మక, సాంఘిక ఏకపాత్రలు), అభ్యుదయ సినీ సంగీత విభావరి కార్యక్రమం, నాటికల ప్రదర్శనలు సాయంత్రం 6 గంటలకు 'మా గమ్యం (భగత్‌సింగ్ స్ఫూర్తి) రూపకం', "ఆడపిల్ల కలలు" (నాటిక) 32 మంది బాలబాలికలు ప్రదర్శిస్తారని తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

శ్రీనివాసరాజును అభినందిస్తున్న జోగి రమేష్

శ్రీనివాసరాజుకు అభినందన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వైసిపి కొండపల్లి పట్టణ అధ్యక్షుడిగా పోరంకి శ్రీనివాస రాజు (బాబ్జి) నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జోగి రమేష్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు, జోగి శ్రీనివాసరాజు ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి మండల అధ్యక్షుడిగా కొటికలపూడి గ్రామ సర్పంచ్ రెంటపల్లి నాగరాజు (డాన్) నియామకమయ్యారు. శుక్రవారం మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి జోగి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై దర్యాప్తు కోరుతూ ర్యాలీలు

ప్రజాశక్తి - కంచికచర్ల : క్రైస్తవ మత బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి కారకులైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన కంచికచర్లలో పాస్టర్లు గురువారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై దర్యాప్తు సక్రమంగా జరగాలని కోరుతూ ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. పాస్టర్లపై జరుగుతున్న దాడులను నివారించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇబ్రహీంపట్నం సిఐకు వినతిపత్రం అందజేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.